AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 135 | గురువారం 4, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00









## అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి పవన్‌కళ్యాణ్‌కు ఆహ్వానం

అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి రావాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం అందింది. బుధవారం మధ్యాహ్నం పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌కు ఆర్ఎస్ఎస్ ప్రాంత సంపర్క ప్రముఖ్ ముళ్లపూడి జగన్ ఆహ్వాన పత్రిక అందించారు.

2 లో..



## హైదరాబాద్ చర్లపల్లిలో భారీ పేలుడు

హైదరాబాద్ లోని చర్లపల్లిలో భారీ పేలుడు సం భవించింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో భారీ శబ్దంతో చోటుచేసుకున్న పేలుడు ధాటికి మ్యాన్ హోల్ మూత ఎగిరిపడింది. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

2 లో..

# ఆరు గ్యారెంటీలు పక్కా అమలు

తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా దీపాదాస్ మున్షీ నియామకం అయిన తర్వాత తొలిసారి గాంధీభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై చర్చించారు. అనంతరం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

- ఇందుకోసం గ్రామ కమిటీల ఏర్పాటు
- లోక్‌సభ ఎన్నికల్లో వ్యూహంపై విస్తృతంగా చర్చ
- పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పలు నిర్ణయాలు
- పిసిసి చీఫ్ రేవంత్ నేతృత్వంలో గాంధీభవన్‌లో భేటీ
- హాజరైన పార్టీ నూతన ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ





2లో



## విద్యార్థులకు గుడ్ న్యూస్..స్కూళ్లకు 6 రోజులు సెలవులు

తెలంగాణలోని పాఠశాలలకు సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో.. జనవరి 12 నుంచి 17 వరకు సెలవులు ఉంటాయని ప్రభుత్వం బుధవారం (జనవరి 3) ఒక ప్రకటనలో తెలిపింది. కాగా జనవరి 13న 2వ శనివారం కాగా.. జనవరి 14న భోగి, జనవరి 15న సంక్రాంతి, జనవరి 16న కనుమ పండుగలు ఉన్నాయి. మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు ఈ సెలవులు వర్తిస్తాయని పేర్కొంది.

# రాష్ట్రానికి అమరరాజా..

- లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంసిద్ధం
- దివిటిపల్లిలో గిగా ప్రాజెక్టు ఏర్పాటుకు అంగీకారం
- భారీ పెట్టుబడులు పెట్టనున్న అమర్ రాజా
- సిఎం రేవంత్ రెడ్డితో సంస్థ ఆశికారులు భేటీ



వివరాలు 2 లో..

తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పు తోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు.

## గవర్నర్ పై హైకోర్టుకు బీఆర్ఎస్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం నామినేట్ చేసిన ఎమ్మెల్సీలను గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ హైకోర్టులో శుక్రవారం విచారణకు రానుంది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ గవర్నర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. వీరిద్దరిని ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గత జూలైలోనే మంత్రిమండలి తీర్మానం చేసింది. దానిని గవర్నర్ కు పంపింది. అయితే, క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. ఈ అంశంలో గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని, క్యాబినెట్ కు ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

## ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీష్ కుమార్..!

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



లోక్‌సభ ఎన్నిలకు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష ఇండియా కూటమి జోరు పెంచుతోంది. మరోవైపు సీట్ల పంపకాలపై ఇండియా కూటమి నేతలు చర్చలు జరుపుతున్న సమయంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. కూటమికి కన్వీనర్‌గా బీహార్ సీఎం, జేడీయూ చీఫ్ నితీష్ కుమార్‌ని నియమించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయాన్ని ఆమోదించడానికి ప్రతిపక్ష పార్టీలు ఈ వారంలో వర్చువల్‌గా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదికపై నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్‌లతో మంగళవారం కాంగ్రెస్ చర్చించింది. కూటమిలో ఇతర భాగస్వామ్య పార్టీలతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై నిన్న నితీష్ కుమార్ శివసేన(యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రేతో మాట్లాడారు.



## కిలాడీ లేడీ అరెస్ట్..

వార్త 2లో

## తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌లు బదిలీ..

వార్త 2లో

## మూడోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు..

**ఢిల్లీ,**

ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ ఈ రోజు కూడా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరు కాలేదు. విచారణకు రమ్మంటూ ఈడీ పంపిన నోటీసులను ఆయన లెక్కచేయలేదు. ఈడీ నోటీసులు



అందుకోవడం ఆయనకు ఇది మూడోసారి.. అయినా కేజ్రీవాల్ స్పందించలేదు. అయితే, ఈడీ నోటీసులు అక్రమమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపిస్తోంది. పార్టీ నేషనల్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ఈడీ విచారణకు హాజరుకాబోడని తేల్చిచెప్పింది. ఈమేరకు ఆమ్ ఆద్మీ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీ ప్రభుత్వం రూపొందించిన లిక్కర్ పాలసీలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి.

# హైదరాబాద్ చర్లపల్లిలో భారీ పేలుడు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ లోని చర్లపల్లిలో భారీ పేలుడు సం భవించింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో భారీ శబ్దంతో చోటుచేసుకున్న పేలుడు ధాటికి మ్యాన్ హోల్ మూత ఎగిరిపడింది. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికుల ద్వారా సమా చారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పరి శ్రమల వ్యర్థాలను డ్రైనేజీలోకి వదలడంతో ఈ పేలుడు సంభవించినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. చర్లపల్లిలోని వెంకట్‌రెడ్డి నగర్‌లో గల మధుసూదన్‌రెడ్డి నగర్‌లో ఈ అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి పవన్‌కళ్యాణ్‌కు ఆహ్వానం

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి రావాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం అందింది. బుధవారం మధ్యాహ్నం పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌కు ఆర్ఎస్ఎస్ ప్రాంత సంపర్క ప్రముఖ్ ముళ్లపూడి జగన్ ఆహ్వాన పత్రిక అందించారు. ఈ భేటీలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, ఆర్.ఎస్.ఎస్ కార్యాలయ ప్రముఖ్ శ్రీ పూర్ణ ప్రజ్ఞ పాల్గొన్నారు. ఆహ్వాన పత్రిక అందించి అయోధ్య రామ మందిర నిర్మాణ విశేషాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. 2024 జనవరి 22న అయోధ్యలో రామమందిరం ప్రాణప్రతిష్ఠ జరగనుంది. ఈ వేడుకకు ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. రజనీకాంత్‌తో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ, రతన్‌టాటాలకు కూడా ఆహ్వానం అందింది. జనవరి 22 మధ్యాహ్నం 12.20 గంటలకు శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమం జరగనుంది. ఈ విషయాన్ని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు.

# కిలాడీ లేడీ అరెస్ట్..రోడ్డు మీద వెళ్లే వారిని లిఫ్ట్ అడగి బెదిరిస్తూ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రోడ్డు మీద వెళ్లే వారిని లిఫ్ట్ అడగడం.. వాహనంలో ఎక్కిన తర్వాత లైంగికదాడి చేసేందుకు ప్రయాత్నం చేశావు అంటూ ఫిర్యాదు చేస్తా అని బెదిరిస్తూ డబ్బులు గుంజుతున్న ఓ మహిళను అరెస్టు చేశారు పోలీసులు. జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ నుంచి కే బి ఆర్ పార్క్ దాకా లిఫ్ట్ కావాలి అంటూ కారులో ఎక్కిన బాధితురాలు బట్టలు చించుకుని రేప్ కేసు పెడతా అంటూ అల్లరి చేసి, తాను అడ్వకేట్ అని తనకు అన్ని సెక్షన్లు తెలుసు అంటూ దబాయించింది. దీంతో జూబ్లీ హిల్స్ పోలీసులకు బాధిత డ్రైవర్ పరమానంద ఫిర్యాదు చేశారు. దీంతో ఐపీసీ 389 సెక్షన్ కింద కేసు నమోదు చేసి కిలాడీ సయిదా నయీమా సుల్తానా(32)ను అరెస్ట్ చేశారు జూబ్లీ హిల్స్ పోలీసులు. కిలాడీ లేడీ మీద నగర వ్యాప్తంగా పలు స్టేషన్లలో 17 కేసులు ఉన్నాయి. కిలాడీ లేడీ వద్ద వందలాది కేసులకు సంబంధించిన కేస్ స్టడీస్ వివరాలు. వాటిని అడ్డుపెట్టుకుని ప్రతి కేసులో ఎలాంటి శిక్ష పడుతుంది అని బాధితులను బెదిరించి డబ్బులు వస్తు చేస్తుంది ఈ లేడీ. పలువురు అమాయకుల మీద కిలాడీ లేడీ కేసులు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌లు బదిలీ..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. పలువురు అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కాను నియమించింది. ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా అహ్మద్ నదీమ్, సాగునీటి శాఖ క్యాదర్శిగా రాహుల్ బొజ్జా బదిలీ చేసింది. మొన్నటి వరకు సీఎంఓ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్‌ను ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించింది.

# విద్యార్థులకు గుడ్ న్యూస్..స్కూళ్లకు 6 రోజులు సెలవులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలోని పాఠశాలలకు సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో.. జనవరి 12 నుంచి 17 వరకు సెలవులు ఉంటాయని ప్రభుత్వం బుధవారం (జనవరి 3) ఒక ప్రకటనలో తెలిపింది. కాగా జనవరి 13న 2వ శనివారం కాగా.. జనవరి 14న భోగి, జనవరి 15న సంక్రాంతి, జనవరి 16న కనుమ పండుగలు ఉన్నాయి. మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు ఈ సెలవులు వర్తిస్తాయని పేర్కొంది. సంక్రాంతి సెలువులు జనవరి 12 నుంచి ప్రారంభం కానున్నాయి. జనవరి 13న రెండో శనివారం, తర్వాత జనవరి 14న ఆదివారం భోగి పండుగ కాగా.. జనవరి 15న సోమవారం సంక్రాంతి పర్వదిన వస్తోంది. ఇక, జనవరి16న కనుమ పండగ ఉంది. కాగా, జనవరి 17న ప్రభుత్వం పాఠశాలలకు అదనంగా సెలవు ఇచ్చింది. దీంతో ఆరు రోజుల పాటు స్కూల్స్‌కు హాలీడేస్ వస్తున్నాయి. ప్రయివేటు విద్యాసంస్థలు సిలబస్ పేరిట పండుగ హాలీడేస్‌లలో క్లాసులు నిర్వహిస్తే ఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ తెలిపింది. కాగా.. జనవరి 26న రిపబ్లిక్,27 చివరి శనివారం, 28 ఆదివారం రావడంతో మరోసారి వరుస సెలవులు విద్యార్థులకు రానున్నాయి.



# రాష్ట్రానికి అమరరాజా..

## లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంసిద్ధం

## దివిటిపల్లిలో గిగా ప్రాజెక్టు ఏర్పాటుకు అంగీకారం

## భారీ పెట్టుబడులు పెట్టనున్న అమర్ రాజా

## సిఎం రేవంత్ రెడ్డితో సంస్థ ఆశికారులు భేటీ



**హైదరాబాద్,జనవరి3 అక్షిత ప్రతినిధి ::**

తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్, మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ , లిథియం–అయాన్ బ్యాటరీ తయరీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్‌లోని ఇ–పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ, ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు అమర రాజా ఎనర్జీ మొబిలిటీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న ఎలక్ట్రానిక్ వెహికల్స్, న్యూ ఎనర్జీ రంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రధాన భూమిక పోషిస్తోందని, కొత్త పరిశ్రమల స్థాపనకు తగినంత మద్దతును ఆశిస్తున్నామని అన్నారు. న్యూ ఎనర్జీ, లిథియం అయాన్ బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో పాటు వివిధ రంగాలలో తెలంగాణలో పెట్టుబడులకు తమ కంపెనీ సంసిద్ధతను ఆయన వ్యక్తపరిచారు.

# ఆరు గ్యారెంటీలు పక్కా అమలు



**హైదరాబాద్,అక్షితప్రతినిధి:**

తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా దీపాదాస్ మున్షీ నియామకం అయిన తర్వాత తొలిసారి గాంధీభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై చర్చించారు. అనంతరం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఎకరం స్థలం కేటాయించాలని నిర్ణయించారు. అలాగే స్టేట్ ఎస్సీ కమిషన్‌ను రద్దుచేసి, దాని స్థానంలో కొత్త కమిషన్‌ను తీసుకురావాలని నిర్ణయించారు. అలాగే జోనల్ వ్యవస్థను సమీక్షించేందుకు కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారం చేపట్టిన తర్వాత తొలిసారి పీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఏఐసీసీ కార్యదర్శులు, మంత్రులు, ఎన్నికల, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ జిల్లాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని రేవంత్ నిర్ణయించారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింతగా చేరువ చేయవచ్చని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసినవారికి పదవులు వస్తాయని, పార్టీ గుర్తింపు ఇస్తుందని రేవంత్ చెప్పారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ భేటీ కానుంది. లోక్‌సభ ఎన్నికలపై ఈ మీటింగ్‌లో చర్చించనున్నారు. ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం అనుసరించా ల్సిన వ్యూహాలపై రాష్ట్ర నాయకత్వానికి కాంగ్రెస్ హైకమాండ్ దిశానిర్దేశం చేయనుంది. అందులో భాగంగా వివిధ రాష్ట్రాల సీఎంలు, పీసీసీ చీఫ్‌లతో అధిష్టానం సమావేశం కానుంది. ఈ భేటీలో పాల్గొనేందుకు రేవంత్ ఢిల్లీ వెళ్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు వైఎస్ షర్మిల సైతం హస్తినకు వెళుతున్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున ఖర్గేతో భేటీ కానున్నారు. గురువారం వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ఢిల్లీకి వెళుతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడుసార్లు ఢిల్లీకి వెళ్లారు. గత ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా మోదీని కలిశారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో మర్యాదపూర్వకంగా మోదీని కలిశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలపై మోదీతో చర్చించారు. ఆ పర్యటన తర్వాత ఇప్పుడు మళ్లీ హస్తినకు రేవంత్ వెళుతున్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్న క్రమంలో రేవంత్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.



# ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన...ఎంపీపీ పుట్టల సునీత



**వేములపల్లి, అక్షితప్రతినిధి:**

ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంప్రజాపాలనకార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య అన్నారు. బుధవారం మండలం లోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనకార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీల పథకాలను అమలు పరచి మాట నిలబెట్టుకుంటుందన్నారు .అందులో భాగంగానే ప్రజాపాలనలో చేయూత మహాలక్ష్మి గృహ జ్యోతి పథకాలు అందరికీ అందించేందుకు దరఖాస్తులు కోరుతోందన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్య చేసి సంపూర్తిగా వివరాలను పొందుపరిచి అధికారులకుఅందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుపల్లి కృష్ణవేణి ఎంపీ ఓ సంగీత గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గ్రామశాఖ అధ్యక్షులు గంటా కృష్ణయ్య నాయకులు సతీష్ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ 5 వ ఫేస్ పార్టీ కార్యాలయం వద్ద చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ప్రేమ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త అని, ఉపాధ్యాయిని రచయిత్రి అని, ఆమె అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, కుల మత భేదాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బతికారని, పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని, నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేశారని చెప్పారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, స్త్రీల అభివృద్ధి కోసం విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని, తెలియజేశారు. గర్భవతులైన వారికి పురుడు పోసి వారి కళ్ళల్లో వెలుగు చూశారని, వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారని కొనియాడారు.ఈ కార్యక్రమములో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయ్ జయంతి వేడుకలు

## మహిళా విద్యా పోరాట యోధురాలు సావిత్రి

## నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మహిళల సమస్యలకు ఓ పరిష్కార మార్గం చూపిన మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే అని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని కొనియాడారు. బుధవారం నకిరేకల్ లో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ మొదటిసారిగా భారతదేశంలో మహిళలకు విద్యా అవకాశాలు కల్పించాలని పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రి భాయ్ అని స్మరించుకున్నారు.బాల్య వివాహాల రద్దు మీద పోరాడిన గొప్ప చరిత్ర అమేదని వ్యాఖ్యానించారు. సతీ సహగమనం నిషేధం,బాలికలకు విద్య, సమాన అవకాశాలు వంటి అంశాలపై



ఆమె చేసిన పోరాటం ఏనాటికి మరువలేనిదని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల మహిళలను బానిసత్వం నుంచి, అక్రమ రవాణా నుంచి కాపాడిన వ్యక్తిగా సావిత్రి భాయ్ పేరుగాంచారని వివరించారు.చిన్నతనంలోనే పెళ్లి కావటం వల్ల విద్యకు దూరమైనప్పటికీ, ఆ తర్వాత భర్త మహాత్మ జ్యోతిబాపూలే సాయంతో చదువుకుని తనతో పాటు బాలికల కోసం పూణేలో ప్రత్యేకంగా మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించిన దూరదృష్టి కలిగిన మహిళా నేత సావిత్రి అని నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ,నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్,రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మహిళా కన్వీనర్ బందెల అనిత,కేతాపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి హమాలి సంఘం వారికి వంట సామాగ్రి అందజేసిన ఎన్ ఆర్ ఐ దంపతులు నెమలి సుదిక మాధవ రెడ్డి (ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యుడు)



**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**

తిరుమలగిరి మండల కేంద్రము లో స్వర్గీయ వర్కాల పుల్లారెడ్డి మనువడు క్రీ" శే"వర్కాల జయ సింహా రెడ్డి జ్ఞాపకార్థం వారి మేన మామ అత్త గారి ఆర్థిక సహకార%శీ% తో హమాలీ కూలీలకు వంట సామాగ్రి అందించినారు. నెమలి శ్రీధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలసాని చంద్ర శేఖర్, గ్రామ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, చెరువు చైర్మన్ పిట్టల కృష్ణ , అందజేశారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల పెద్ద భాస్కర్ రెడ్డి, కటికర్ల మల్లయ్య , చిట్టి , చిన్న భాస్కర్ రెడ్డి, సాలయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీలో చేరిన భోగారం ఎంపీటీసీ గోగు పద్మ

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీలను తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్విజయంగా అమలు చేస్తుండడంతో ఆకర్షితులై మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కండువా కప్పి గోగు పద్మ సత్యము కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి కలిసికట్టుగా పనిచేస్తూ రామన్నపేట అభివృద్ధికి దోహదపడాలని ఆయన సందర్భంగా సూచించారు. గోగు పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలు చేయడం అభినందనీయమని వీటన్నిటిని అర్హులైన ప్రజలందరికీ చేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు, నాయకులు వెంకటేష్ తదితరులున్నారు.

# జనగామ జిల్లాలో ప్రజా పాలన దరఖాస్తులు పరిశీలన...!





## ఆకస్మిక తనిఖీలు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య,అదనపు కలెక్టర్...!!

**జనగామ,అక్షిత ప్రతినిధి:బచ్చన్నపేట / నర్మెట/ తరిగొప్పుల/చిల్పూర్**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, ఆరు గ్యారంటీ కార్యక్రమం, జనగామ జిల్లాలో (ఐదవ రోజు) కొనసాగుతున్న, పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్, తో కలిసి బచ్చన్నపేట్ మండలం, కొడవటూర్, నర్మెట మండలం , హన్మతపూర్, తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి, బొత్తలపర్రే, చిల్పూర్ మండలం, కొండాపూర్, లింగంపల్లి గ్రామాల్లో, మండలల్లోనీ ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరిస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించి దరఖాస్తులను ఎలా నింపుతున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు, దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వీకరించాలని, ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ లు ,ఏర్పాటు చేసినట్లు ప్రజలు ఎలాంటి సందేహాలు దరఖాస్తుల పూరింపు తదితర సందేహాలు ఇక్కడ తెలుసుకోవచ్చన్నారు,కొన్నిచోట్ల దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన జిరాక్స్ లు ,ఫోటోలను అధిక ధరలకు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ప్రతి కేంద్రంలో ప్రజలందరికీ కావలసినన్ని దరఖాస్తు ఫారాలు సిద్ధంగా అందుబాటులో ఉన్నాయన్నారు,కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరి వద్ద నుండి చివరి దరఖాస్తు తీసుకునే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు,ప్రజా పాలన గ్రామసభలు నిర్వహణ జరుగుతుందని ప్రజల సౌకర్యార్థం దరఖాస్తు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు టెంట్లు కుర్చీలు త్రాగునీరు కల్పించామని, క్యూలైన్లు ఏర్పాటు చేశామని, తెలిపారు, ఆయన వెంట, ప్రజా పాలన ప్రత్యేక అధికారులు బి.నాగులు, డాక్టర్ నరసయ్య, దామోదర్ రావు ,రమేష్, కొర్నిలియస్, స్థానిక ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ప్రజాపాలన ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# పోలీస్ కమిషనర్ ను కల్సిన సాంగ్లీ జిల్లా కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా కలెక్టర్ డా. రాజ దయానిధి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో మార్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. వ్యక్తిగత కార్యక్రమాల కోసం వరంగల్ చేరుకున్న సాంగ్లీ జిల్లా కలెక్టర్ పోలీస్ ను మార్యాదపూర్వకం కలిసారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు ఇరు పలు అంశాలపై ముచ్చటించుకున్నారు.

# సదరం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా పరిధిలో జనవరి మాసా నికి గాను అర్హులైన వారు సదరం క్యాంపు కోసం దరఖాస్తు చేసుకోవా ల్సిందిగా డీఆర్డీఏ పీడీ ఎం.సంపత్రావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మీసేవా కేంద్రాల్లో సదరం స్లాట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 9న మానసిక వికలాంగుల విభాగానికి, 12న మూగ, చెవిటికి సంబంధించి, 23, 24, 25 తేదీల్లో ఆర్థో విభాగానికి సంబంధించిన వారికి, 29, 30 తేదీల్లో సదరం కంటికి సంబంధించి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కం టి పరీక్షకు వరంగల్ ప్రాంతీయ కంటి ఆస్పత్రిలో, మిగతా వాటికి ఎంజీ ఎం ఆస్పత్రిలో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రిటైర్డ్ డీసీపీ కూతురు వివాహానికి హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ లోని శామీర్ పేట మండలం అంతయపల్లి గ్రామంలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో జరిగిన రిటైర్డ్ డీసీపీ బద్దం లింబా రెడ్డి కూతురు శిఖర-సంతోష్ వివాహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా చైతన్య స్ఫూర్తి...సావిత్రీబాయి పూలే

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మహిళలకు చదువు నేర్పిన మొదటి గురువు సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమం ను ప్రాథమిక పాఠశాలలో ,మరియు ఎర్రగడ్డ సెంటర్లో మహిళలతో ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కనకసేన మాట్లాడుతూ విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని 18వ శతాబ్దంలోనే మహాత్మ జ్యోతి రావుపూలే,సావిత్రీబాయి పూలే దంపతులు మొక్కవోని దీక్ష వల్ల అప్పటి సమాజంలో హీన స్థితిలో ఉన్న స్త్రీల జీవితాలకు అండ దొరికిందనీ.సమాజంలో ఉన్న రుగ్మతలను నువ్వు కూడా రూపుమాపడానికి విశేష కృషి చేసిన తన భర్త జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రీబాయి దేశంలో మహిళా విద్యకు దారిదీపమై చైతన్య వెలుగులు నింపారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి , గణేష్





, యోగితా బాలీ, భార్గవి సామాజిక కార్యకర్త వేముల సైదులు , ఈదులకంటి శివకుమార్ , నిమ్మనగోటి సైదులు , గ్రామ మహిళలు దుర్గమ్మ , పద్మ , అండాలు ,లక్ష్మీ వసంత , దేవయాని , , అనసూర్య , సుభద్ర , ధనమ్మ నరసమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా అల్వాల్ రాజు వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిమ్మ జాతి వర్గాల అభ్యున్నతికి కృషిచేసి కులమత భేదాలకు సమ సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి పీడిత వర్గాల ఆశాజ్యోతి ముఖ్యంగా స్త్రీల అభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే రచయితగా భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయులురాలు గా ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు చదువు నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్తగా అనేక పోరాటాలు చేసిన నాయకురాలు అని ఉన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేష్, పస్తం నర్సింహులు, దేవరకొండ మల్లేష్, కొన్ని సర్పంచ్ వెంకటేష్ గౌడ్, గుడ్ల మనోహర్, జయరాజ్, కొల్లూరు రామచంద్ర%శీ%, వెంకటేశంగుప్త, సందల రాము, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం నిమ్మల నవీన్

**అక్షిత న్యూస్ మాదుగులపల్లి:**

మండలంలోని సీతయ్య తండా గ్రామానికి చెందిన రమావతి కోమటి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి మృత దేహానికి నివాళులర్పించారు . అనంతరంకుటుంబసభ్యులను పరామర్శించారు. మృతురాలి దహనసంస్కారాలనిర్వహణకు కుటుంబసభ్యులకు రూ.5వేలు నగదుఆర్థికసహాయంఅందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ తదతరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# వలసాధిపత్యం లక్ష్యంగా విద్యావిధానం




హిందూత్వ శక్తుల విషయానికి వస్తే వారేనాడూ స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా లేరు. దేశ నిర్మాణం అనే విషయం వారికేనాడూ అర్థం కాలేదు, కాదు కూడా. సామ్రాజ్యవాదం ప్రభావం ఏమిటో, ఆ ప్రభావం నుండి మన ప్రజలను ఎందుకు బైటకు తీసుకురావాలో కూడా వాళ్ళకి బోధపడే విషయం కాదు. కేవలం మన ప్రాచీన కాలపు ఘన కీర్తి గురించి కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసే చదువులు ఉంటే చాలు. అందుకే కోర్సులలో సామ్రాజ్యవాద భావజాలం నిండి వున్నా, దానితోబాటు కొంత వైదిక పరిజ్ఞానాన్ని జోడిస్తే చాలు వాళ్ళకి. ప్రస్తుతం మన దేశంలో అమలులోకి వస్తున్న విద్యావిధానం సరిగ్గా ఇటువంటిదే. కేవలం సాయుధ బలంతోనో లేక ఆర్థిక శక్తితోనో మాత్రమే సామ్రాజ్యవాదం మూడవ ప్రపంచ దేశాల మీద తన పెత్తనాన్ని సాగిస్తుందనుకోవద్దు. భావజాల రంగంలో సైతం తన ఆధిపత్యాన్ని నెలకొల్పి, తద్వారా తాను ఏ విధంగా కోరుకుంటోందో, అదేమాదిరిగా బాధిత దేశాల ప్రజలు ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకునేలా ప్రభావితం చేస్తుంది. అందుచేత మూడవ ప్రపంచ దేశాలలో స్వాతంత్ర్యం నెలకొనాలంటే ముందుగా ఆ దేశాల ప్రజల మనస్సుల మీద ఉన్న వలసాధిపత్యాన్ని వదిలించుకోవాలి. సామ్రాజ్యవాద వక్రీకరణల తెరలను చీల్చుకుని ఆ ప్రజలు వాస్తవం ఏమిటో గ్రహించగలగాలి. వలసవాద వ్యతిరేక పోరాటం ఈ వాస్తవాన్ని గుర్తించింది. నిజానికి ఈ చైతన్యం ఉదయించినప్పుడే ఆ పోరాటం మొదలైంది. ఐతే, రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినంత మాత్రాన సామ్రాజ్యవాద ఆధిపత్యం అంతటితో ముగిసిందని అనుకోరాదు. కొత్తగా స్వతంత్రం పొందిన దేశాల్లో సామ్రాజ్యవాదపు తప్పుడు భావజాల ప్రభావాన్ని అంతం చేసే విధంగా అక్కడ విద్యా వ్యవస్థ నిరంతరం పాటుపడాల్సి వుంటుంది.ఇది జరగాలంటే మన దేశంలోని విద్యా వ్యవస్థల్లో బోధనాంశాలు, పాఠ్యాంశాలు సామ్రాజ్యవాద దేశాల్లోని విద్యా వ్యవస్థల్లో బోధించే వాటికి భిన్నంగా ఉండాలి. సాంఘిక శాస్త్రాలలో, భాష, లలిత కళలు తదితర అంశాలలో మన దేశ వర్తమానాన్ని అర్థం చేసుకోవాలంటే వలస పాలనలోని మన గతాన్ని, ఆ పాలన ఫలితాలను సక్రమంగా అర్థం చేసుకోవాల్సిందే.ఐతే, సామ్రాజ్యవాద దేశాలలోని విశ్వవిద్యాలయాలు వలస పాలనకు సంబంధించిన గతంతో సంబంధం లేకుండా మన వర్తమానాన్ని వివరించడానికి పూనుకుంటాయి. మన దేశం వెనుకబడిపోడానికి కారణాలు మన సోమరిపోతు తనం అనో, మనకు వ్యాపార దక్షత లేకపోవడం అనో, మన మూఢవిశ్వాసాలు అనో, లేకపోతే మన అధిక జనాభా అనో చెప్తాయి. ఇక ప్రకృతి శాస్త్రాల విషయంలో కూడా మూడో ప్రపంచ దేశాల విశ్వవిద్యాలయాలలోని పాఠ్యాంశాలు సామ్రాజ్యవాద దేశాలలోని పాఠ్యాంశాలు ఒకే మాదిరిగా ఉండకూడదు. ఐన్‌స్టీన్ సిద్ధాంతంలోనో, క్వాంటం ఫిజిక్స్ లోనో సామ్రాజ్యవాద భావజాలం ఉందని చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. సామ్రాజ్యవాద దేశాలలో శాస్త్రవిజ్ఞానం ప్రాధాన్యతలు, సవాళ్ళు వేరు. మూడవ ప్రపంచ దేశాలలో ప్రాధాన్యతలు, సవాళ్ళు వేరు. ఇరవయ్యో శతాబ్దపు ప్రముఖ మార్క్సిస్టు మేధావి, బ్రిటిష్ శాస్త్రవేత్త అయిన జెడి బెర్నాల్ అభిప్రాయం ఇది. మూడవ ప్రపంచ దేశాల విశ్వవిద్యాలయాలలో కోర్సులు, పాఠ్యాంశాలు అచ్చం సామ్రాజ్యవాద దేశాల యూనివర్సిటీలలోని కోర్సుల మాదిరిగానే ఉండా లనుకోవడమే సామ్రాజ్యవాద భావజాలపు ఆధిపత్యానికి నిదర్శనం. నయా ఉదారవాద విధానాలకు పూర్వ కాలంలో మన దేశ విద్యావిధాన రూపకర్తలకు ఈ విషయం అవగాహనలో ఉంది. ఆ కాలపు విద్యా వ్యవస్థలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, ఆ విద్యావిధానపు దార్శనికతలో లోపం ఉందని చెప్పలేం.నయా ఉదారవాద విధానాలు మొదలయ్యాక పరిస్థితులలో మార్పులు చోటు చేసుకోవడం మొదలైంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో భారత బడా బూర్జువావర్గం పెనవేసుకుపోవడం మొదలైంది. మన దేశంలోని ఉన్నత మధ్యతరగతి యువత బహుళజాతి కార్పొరేషన్లలో ఉద్యోగాలకోసం వెంపర్లాడడం పెరిగిపోయింది. విదేశీ మార్కెట్లకు సరుకులను ఎగుమతి చేయడం మీద, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం మీద అంతకంతకూ మన దేశాభివృద్ధి ఆధారపడడం మొదలైంది. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు సైతం మళ్ళీ ఈస్ట్ ఇండియా కంపెనీని మన దేశానికి ఆహ్వానించాలని సూచించేదాకా పోయారు.నయా ఉదారవాదం అంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. ఈ ఆధిపత్యం ప్రపంచం అంతటా ఒకే విధంగా ఉండే సాంకేతిక యాజమాన్యంతో ముడిపడింది. అందుచేత ప్రపంచవ్యాప్తంగా ఒకేరూపంలో ఉండే విద్యా విధానం కావాలన్న వత్తిడి పెరిగింది. ఆ విధమైన విద్యావిధానం ఉంటేనే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి కావలసిన సాంకేతిక నిర్వహణాధిపత్యం ప్రపంచమంతటా నెలకొల్పడం సాధ్యపడుతుంది. అటువంటి విద్యావిధానం సామ్రాజ్యవాద దేశాలలో తయారైందే అయివుండాలి. ఇప్పుడు విద్యావిధానం విద్యార్థుల మెదళ్ళను సామ్రాజ్యవాద ప్రభావం నుండి బైటకు తేవడం అనే లక్ష్యంతో కాకుండా, మళ్ళీ వారిని సామ్రాజ్యవాద బంటుల మాదిరిగా తయారుచేసే లక్ష్యంతో రూపొందుతోంది.ఈ సంగతిని దృష్టిలో ఉంచుకునే గత యుపిఎ ప్రభుత్వం భారత దేశంలో తమ బ్రాంచీలను నెలకొల్పాలని విదేశీ యూనివర్సి టీలను ఆహ్వానించింది. మన దేశంలోని కొన్ని యూనివర్సిటీలను దత్తత తీసుకుని వాటిని విదేశీ యూనివర్సిటీల మాదిరిగా తీర్చిదిద్దా లని కోరింది. ఆ విధంగా ఇక్కడికి ఆహ్వానించబడిన ఆక్స్‌ఫర్డ్, హార్వార్డ్, కేంబ్రిడ్జ్ వంటి విదేశీ యూనివర్సిటీలు ఇక్కడి సిలబస్‌ను అనుసరించనవసరం లేదని, తమ తమ దేశాల్లో అమలు చేసే సిలబస్‌నే ఇక్కడ కూడా అమలు చేయాలని కోరింది. భారతీయ యూనివర్సిటీలలో, సామ్రాజ్యవాద దేశాలలోని యూనివర్సిటీలలో ఏకరూప బోధనాంశాలు, సిలబస్ లు ఉండేవిధంగా ఒక ప్రక్రియ మొదలైంది. అంటే వలసవాద భావజాలం నుండి బైటపడడానికి అంతవరకూ జరిగిన కృషిని తిరగదోడే క్రమం మొదలైంది. పార్లమెంటులో మన మానవ వనరుల అభివృద్ధిమంత్రి మన దేశంలో హార్వార్డ్ తరహా విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని, ా చేస్తామని ప్రకటించారు కూడా.

## ఆన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై ప్రత్యేక డ్రైవ్‌లు : ఆర్‌బిఐ




**ముంబయి :**

బ్యాంకు ఖాతాదారుల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్‌లను చేపట్టాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) విత్త సంస్థలకు సూచించింది. ఇందుకోసం మరిన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆర్‌బిఐ నోటిఫికేషన్ ప్రకారం బ్యాంకులు వినియోగంలో లేని ఖాతాలు, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించి లేఖలు, ఇ-మెయిల్ లేదా ఎస్‌ఎంఎస్ పంపడం ద్వారా ఖాతాదారులను సంప్రదించాలి. ఈ మెయిల్/ఎస్‌ఎంఎస్‌లను మూడు నెలలకు ఒకసారి పంపాలి. అవసరమైతే ఖాతాదారును కనుగొనేందుకు ఇంట్రడ్యూసర్‌ను, నామినీని కూడా సంప్రదించాలి. సదరు ఖాతాదారుల ఆచూకీ తెలుసుకునేందుకు తరచూ క్యాంపెయిన్‌లు చేయాలని తెలిపింది. బ్యాంకింగ్ వ్యవస్థలో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించేందుకు, ఆ నిధులను వాటి అసలు యజమానులకు తిరిగి అందించేందుకు ఇప్పటికే బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకు తీసుకుంటున్న చర్యలకు ఈ మార్గదర్శకాలు అదనపు మద్దతు ఇవ్వనున్నాయి.

## మార్కెట్లకు తొలి రోజు స్వల్ప లాభాలు

**ముంబయి :**

కొత్త ఏడాది 2024 తొలి రోజు దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత కొంత కొనుగోళ్ల మద్దతు లభించింది. తుదకు బిఎస్‌ఇ సెన్సెక్స్ 31.68 పాయింట్లు పెరిగి 71,272 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 10.50 పాయింట్ల స్వల్ప లాభంతో 21,742 వద్ద నమోదయ్యింది. నిఫ్టీలో నెస్లే, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు ఐషర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఆటో, హిందాల్కో షేర్లు అధిక ఒత్తిడిని ఎదుర్కొన్న వాటిలో ఉన్నాయి.



# విమానయాన ఇంధనం చౌకధరల్లో 4 శాతం తగ్గింపు



## వాణిజ్య సిలిండర్‌పై రూ.1.50 కోత

**న్యూఢిల్లీ :**

సామాన్యులు వినియోగించే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తారా స్థాయికి చేర్చి.. జేబులకు చిల్లు పెడుతోన్న మోడి సర్కార్ ధనవంతులు ప్రయాణించే విమానయాన ఇంధన ధరలను మాత్రం వరుసగా తగ్గిస్తుంది. విమానాలకు ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలకు తాజాగా 4 శాతం కోత పెడుతూ చమురు మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో కిలోలీటర్ ఎటిఎఫ్‌పై రూ.4,162.5 లేదా 3.9 శాతం తగ్గించి రూ.1,01,993.17 నిర్ణయించింది. కొత్త ధరలు జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చాయి.తాజా ప్రకటనతో వరుసగా మూడు నెలలోనూ తగ్గించినట్లయ్యింది. డిసెంబర్‌లో 6 శాతం లేదా రూ.6,854, నవంబర్‌లో 4.6 శాతం లేదా 5,189 చొప్పున తగ్గించింది. గతేడాది జులై ఒక్కటో తేది నుంచి ఇప్పటి వరకు దాదాపు 45 శాతం లేదా రూ.29,391 కోత పెట్టింది. ఈ తగ్గింపులు విమానయాన పరిశ్రమకు ఆర్థికంగా మద్దతును ఇవ్వనున్నాయని చమురు మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు 19 కిలోల వాణిజ్య సిలిండర్‌పై కేవలం రూ.1.50 తగ్గించి.. ఢిల్లీలో రూ.1,755.50గా నిర్ణయించింది. కాగా.. పెట్రోల్, డీజిల్ ఇంధన ధరలను యథాతథంగా కొనసాగించాలని కేంద్రం భావించింది. గృహాల కోసం ఉపయోగించే గ్యాస్ ధరను కూడా ఇది వరకు స్థాయిలోనే ఉంచింది. అంతర్జాతీయ ధరల ఆధారంగా ప్రతి నెల 1వ తేదీన వంట గ్యాస్, ఇంధన ధరలను కేంద్రం సవరిస్తుంది.

## నెట్‌వర్క్ ఆధునీకరణపై బిఎస్ఎన్ఎల్ దృష్టి

## హెచ్ఎఫ్‌సిఎల్‌తో రూ.1,127 కోట్ల డీల్

**న్యూఢిల్లీ :**

ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఆధునీకరణపై మరింత దృష్టి సారించింది. సంస్థ ఆప్టికల్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ (ఒటిఎన్) ఇన్‌ఫ్రాస్ట్రక్షర్‌ను పూర్తిగా మార్చనుంది. ఇందుకోసం హెచ్ఎఫ్‌సిఎల్ లిమిటెడ్‌కు రూ.1,127 కోట్ల విలువ చేసే భారీ ఆర్డర్‌ను ఇచ్చింది. బిఎస్ఎన్ఎల్ చేపట్టే సమగ్ర నెట్‌వర్క్ అప్‌గ్రేడ్ కేవలం కంపెనీ బ్రాడ్‌బ్యాండ్ సేవల అవసరాలను తీర్చడమే కాకుండా రాబోయే సంవత్సరాల్లో మెరుగైన 4జి సేవలను అందించడంతోపాటు 5జి సర్వీస్‌పైనా దృష్టి పెడుతున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. అత్యాధునిక ఆప్టికల్ టెక్నాలజీని అమలు చేయడానికి నోకియా నెట్‌వర్క్‌తో వ్యూహాత్మకంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నామని హెచ్ఎఫ్‌సిఎల్ వెల్లడించింది.




## సెన్సెక్స్ 380 పాయింట్లు ఫట్




**ముంబయి :**

అమ్మకాల ఒత్తిడితో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలు చవి చూశాయి. సూచీలు జీవనకాల గరిష్ఠాలకు చేరడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్ 379.46 పాయింట్లు కోల్పోయి 71,892కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 76.10 పాయింట్లు తగ్గి 21,666 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో దాదాపు 1,691 షేర్లు లాభపడగా.. 1,631 షేర్లు ప్రతికూలతను ఎదుర్కొనగా.. 72 సూచీలు మాత్రం యథాతథంగా నమోదయ్యాయి. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంక్ అధిక నష్టాలను చవి చూడగా..కోల్ ఇండియా, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా, దివిస్ ల్యాబ్స్, సిప్లా ఎక్కువగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

## స్టార్టప్ సెటిల్‌కు రూ.10 కోట్ల నిధులు

**బెంగళూరు :**

ప్రముఖ కో-లివింగ్ ఆపరేటర్, ప్రాప్‌టెక్ స్టార్టప్ అయినా సెటిల్ కొత్తగా రూ.10 కోట్ల నిధులు సమీకరించినట్లు వెల్లడించింది. తన వ్యాపారాన్ని విస్తరించేందుకు గృహాస్, వి ఫౌండర్ సర్కిల్‌తో సహా పెట్టుబడిదారుల నుండి ఈ మొత్తాన్ని పొందినట్లు తెలిపింది. బెంగళూరు, హైదరాబాద్, గురుగ్రావ్, చెన్నైరులలో కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఇది ఈ నాలుగు నగరాల్లో మొత్తం 4000 పడకల సామర్థ్యంతో 60 పైగా కో లివింగ్ స్పేసేస్‌ను కలిగి ఉంది. ప్రధానంగా వృత్తి నిపుణులను లక్ష్యంగా చేసుకుని.. ఒక్కో బెడ్‌కు రూ. 12500- రూ.18,000 ధర పరిధిలో అద్దె వసతిని కల్పిస్తుంది.



# చదువుల తల్లి సావిత్రి పూలే

ఎఐఎఫ్ డిడబ్ల్యు ఆధ్వర్యంలో సావిత్రి పూలే జయంతి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి యాద్గర్ పల్లిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎఫ్డిదబ్లు రాష్ట్ర అధ్యక్షులు వస్కుల సైదమ్మ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడత ప్రజలు ముఖ్యంగా స్త్రీల అభివృద్ధికి కృషిచేసిన తొలి మహిళ ఉద్యమకారిణి అన్నారు. స్త్రీల విముక్తి కోసం శ్రమించిన త్యాగశీలి, చిన్న వయస్సులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రు బాలికలకు (దళిత బాలికలకు) పాఠశాలలు నడిపిన సావిత్రి పూలే అన్నారు. కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర సభ్యులు మట్టయ్య కాశీ గోపి, ఆమని సుకన్య ప్రవలిక, నాయకులు భరత్ భాస్కర్ పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి.. కెవిపిఎస్ నివాళులు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమడాల పరుశురాములు, జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి మిర్యాలగూడ పట్టణంలోనే వినోబా నగర్ లో నిర్వహించారు. భారతదేశంలో ఆడపిల్లలకు చదువు ఎందుకనే రోజుల్లో సావిత్రిబాయి పూలేని జ్యోతిరావు పూలే బడిపంతులమ్మగా చేయించారు. మొదటి పంతులమ్మగా సావిత్రిబాయి పూలే ఇవాళ చదువుల తల్లిగా నిలబడ్డదని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు అన్నారు. తల్లిని స్ఫూర్తిగా తీసుకొని ఈనాడు మహిళా లోకం అన్నిట్లో తానై ముందుకు నడుస్తున్నదన్నారు. దేశంలో మహిళల మీద జరుగుతున్న హింస వివక్షత పోయిన్నాడే సావిత్రిబాయి పూలేకు నిజమైన నివాళులర్పించిన వాళ్ళవుతారని అన్నారు. దేశంలో దళిత మహిళలను అక్షరాస్యత పేరుతో మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాల మానాడు జాతీయ నాయకులు ముండ్ల కాంతయ్య ఎస్సీ ఎంప్లాయిస్, దళిత సంఘాల నాయకులు కోడిరెక్క శౌరి, తాళ్లపల్లి నాగయ్య, కోడిరెక్క రాజు, కోడి రెక్క నరసింహ, దున్న అచ్చాలు, దైద దేవయ్య, కోడిరెక్క చిన్నప్ప పాల్గొన్నారు.

# సావిత్రిబాయి ఫూలే ..స్ఫూర్తితో చదవాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



క్రాంతి దర్శి, తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే 193వ జయంతిని బుధవారం బకాలవాడ జడ్పిహెచ్ఎస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే వేషధారణలో విద్యార్థిని వెన్నెల ప్రసంగించారు. మహిళల విద్య కోసం పోరాటం చేసి మొట్టమొదట ఆడపిల్లల పాఠశాల నెలకొల్పిన సావిత్రిబాయి పూలేకి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జయంతి ఉత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా మహిళ



ఉపాధ్యాయులు పుష్పలత, పద్మజ, నాగరాణి, అప్పమాంబ, సైదమ్మ, ఝాన్సీ, అనిత, పద్మ, పద్మావతిలను సుష్మ, అశ్విత, ఉదయశ్రీ, చరిష్మాలు కలాలను బొక్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సావిత్రిబాయి స్ఫూర్తి ప్రసంగాన్నిచ్చిన వెన్నెలను ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి, లీగల్ లిటరసీ ఇంచార్జ్ ప్రభాకర్ అభినందించారు.

## మహిళా హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే

చేర్యాల,జనవరి 3 అక్షిత ప్రతినిధి: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా,బుధవారం చేర్యాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సమాజం లో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రి బాయి పూలే మాతృమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల, లెనిన్ నగర్ గ్రామ సర్పంచ్ సానాది సబితా భాస్కర్, లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మీరెడ్డి, మరియు తోట్ల రాజేశ్వరి,జయ,హరిత, సుమలత, రేష్మ , లక్ష్మి, తార, తదితరులు పాల్గొన్నారు.



# సమస్య పరిష్కరించాలని ఆటో డ్రైవర్లు, యాజమానుల బిక్షాటన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సమస్య పరిష్కారానికి ఆటో మోటార్స్ యూనియన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల బిక్షాటన కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడలో బుధవారం ఆటో డ్రైవర్స్, వర్కర్స్, ఒనర్స్ బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మిర్జా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ 6 గ్యారంటీల్లోని మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు పథకం 27 రోజులు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, దీనివలన దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల రవాణా రంగ కార్మికులు రోడ్డున పడి బిచ్చమెత్తుకునే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వానికి తెలిసే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ట్రాన్స్పోర్ట్ ఆటో రంగ కార్మికులు బిక్షాటన చేశారన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగ




కార్మికులు రోడ్డున పడ్డారని ఫ్రీ బస్సు మహాలక్ష్మి పథకాన్ని ఎత్తివేయాలని లేదా నెలకు 15 వేల రూపాయల ఫ్రీ బస్సు నష్టపరిహార భృతి ఇవ్వాలని భిక్షాటన చేసి నిరసన తెలిపారాన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గంలోని హాలియా, మాటూరు, అప్పలమ్మగూడెం, పెద్దదేవులపల్లి, అడవిదేవులపల్లి, తుమ్మడం, సోమవారం, దాసారం, ఊట్లపల్లి, తక్కెళ్ళపాడు, తడకమల్ల, కేశవపురం, నేరేడుచర్ల, దామరచర్ల, తిప్పర్తి, మాడుగుల పల్లి వివిధ అడ్డాల అధ్యక్ష, కార్యదర్శులు కమిటీ కార్యవర్గ సభ్యులు ఆటో కార్మికులు ఓనర్లు డ్రైవర్లు పాల్గొన్నారు? నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వేజ్? శ్రీను? సైదులు? కాశయ్య? శ్రీను? ఇస్మాయిల్ జానీ, మౌళి, అమీరు, సోహెలు సిరాజు కోటేశు కోటిరెడ్డి విజయ్, సైదాచారి, శ్రీకాంత్, మధులు పాల్గొన్నారు.

# బీసీల సమగ్రాభివృద్దే ..ప్రభుత్వ లక్ష్యం

## రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**



ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బీసీలకు విద్య, ఉపాధి అవకాశాల్లో కల్పనలో కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ పనితీరుని, ప్రస్తుతం ఉన్న గురుకుల విద్యాలయాలు, బీసీ కార్పొరేషన్ రుణాలు ,



ఆత్మగౌరభవనాలు, ఫెడరేషన్లకు సంబంధించిన అనేక విషయాలను ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు. సంక్షేమాన్ని ప్రజలకు అందించటం ఒక అదృష్టంగా భావించి అధికారులందరూ బీసీల సామగ్రాభివృద్ధి కోసం, నిరుపేదలైన బీసీ ప్రజల సంక్షేమ%శీ% , వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం కోసం నిబద్ధతతో పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించడానికి అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. బిసి సంక్షేమ శాఖలోని హాస్టల్లో విద్యార్థుల సంఖ్య , అవసరమైన నిధులు , వసతుల గురించి, రాష్ట్రం లోని స్టడీ సర్కిల్స్లో ఇస్తున్న కోచింగ్ గురించి ఈ సమావేశంలో సమీక్షించారు. గురుకుల పాఠశాలల పనితీరు, విద్యార్థులు సాధిస్తున్న ఉత్తీర్ణత శాతం గురించి మంత్రి సమీక్షించారు.బుధవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఐఏఎస్ ,అడిషనల్ సెక్రెటరీ పద్మ, ఎంబీసీ సీఈఓ అలోక్ కుమార్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు, చంద్రశేఖర్, సంధ్య, విమల, శ్రీనివాస్ రెడ్డి , మద్దిలేటి, మంజుల, ఉదయ్ ప్రకాష్, తిరుపతి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయిపూలే మహిళా లోకానికి ఆదర్శం

## వివక్షతలు లేని సమసమాజ స్థాపనే

## ఆమె అంతిమ ధ్యేయం

## కెవిపిఎస్,విద్యావంతుల వేదిక



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

19వ శతాబ్దంలో పితృస్వామిక వ్యవస్థకు, పురుషాధిక్య సమాజానికి, వ్యతిరేకంగా ఉద్యమించిన ఈ దేశ తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు కొనియాడారు.సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ మహిళలపట్ల వివక్షతలు రూపుమాపబడాలంటే విద్యయే పదునైనన ఆయుధమని భావించి ఈ దేశంలో మొట్టమొదటిసారిగా మహిళలకు విద్యను అందించడానికి శ్రీకారం చుట్టిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల కోసం సుమారుగా 52 మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను బోధిస్తున్న క్రమంలో ఆధిపత్య బ్రాహ్మణీయ శక్తులు అనేక రకాలుగా సావిత్రిబాయి పూలేని వేధించినప్పటికి వాటన్నింటిని ప్రతిఘటించి మహిళలను చైతన్యవంతం చేయడంలో క్రియాశీలక భూమిక పోషించింద న్నారు.సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో భారతదేశంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు.అణగారిన వర్గాల మహిళలకు సంపూర్ణమైన హక్కులు దక్కాలంటే పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో సబ్ కోటా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఆదివాసి గిరిజన,గోండు లాంటి మారుమూల తండాలకు విద్యను అందించడానికి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో వివక్షతలు లేనటువంటి సమాజం కోసం పోరాడుదాం అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి షాక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికహైదరబాద్ గాంధీ భవన్ లో ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లుమాజీ కార్పొరేటర్లు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ దీప్ దాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం సిఎం. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వేముల శ్రీనివాస్, మానస ప్రసాద్,నెక్కొండ కవిత కిషన్, చీకటి శారద ఆనంద్ , షార్జా బేగం, మామిండ్ల రాజయ్య యాదవ్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్ స్వామి చరణ్, తాడిశెట్టి విద్యాసాగర్, వేల్పుల మోహన్ రావు, గోల్కొండ రాంబాబు, మైసారపు సిరిల్ లారెన్స్, సిల్వేరు విజయ్ భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు పోగుల శ్రీనివాస్, నలుబొల సతీష్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న జక్కుల రవీందర్ యాదవ్ పోతుల శ్రీమాన్ సయ్యద్ విజయశ్రీ రజాలి, బంక సరళ సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి... నాంపల్లి జెడ్పీటీసీ ఏవి రెడ్డి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం గ్యారంటీల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ బుధవారం నాంపల్లి మండలంలోని చిట్టెంపహడ్ , దేవత్ పల్లి గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. ఈ కార్యమానికి నాంపల్లి జెడ్పీటీసీ ఏవి రెడ్డి హాజరై ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలించారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులకే ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చూసుకుంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక చిట్టెంపాడు సర్పంచ్ చందు యాదవ్ దేవత్ పల్లి సర్పంచ్ కుందారపు రమేష్, అధికారులు ఏఈ రామ్ చంద్ కిరణ్ కుమార్, పెద్దాలు,గ్రామస్తులు నాగయ్య గౌడ్ జక్కుల రాజు, నారోజు సైదాచారి, పోలేపాక శ్రీరాములు, వెంకటయ్య, దూదిమెట్ల యాదగిరి, అంజయ్య, రాములు, లచ్చుమ్మ ,అలివేలు ,వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# మూడు మండలాల ప్రజాపాలనల్లో బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలనలో మిర్యాలగూడ , వేములపల్లి మండలాలలో ప్రజల వద్దకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీలకు శ్రీకారం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని క్రిస్టాపురం , అన్నారం గ్రామాల్లో మరియు వేములపల్లి మండలం సల్కునూర్, దామరచర్ల మండలంలోని వీర్లపలెం, కొత్తపేట తండా, కేటావత్ తండా, తాల్లవీరప్పగూడెం గ్రామాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫార్మ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన జనవరి 6 వరకు కొనసాగుతుందని ప్రజలు సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. రాష్ట్రంలో నూతనంగా కొత్త కరోనా వైరస్ కేసులు కూడా వస్తుండడంతో ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండాలన్నారు. దరఖాస్తు అప్లికేషన్ ఫార్మ్ లు బయట ఎక్కడ కానరాదని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందన్నారు. అలాగే రేషన్ కార్డు లేని వారు ఎవ్వరు నిరుత్సాహ పడకూడదని , రేషన్ కార్డు లేకపోయినా కూడా అప్లికేషన్ చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత గత 10 సవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. అందుకే అప్లికేషన్ తో పాటు ఒక తెల్ల కాగితంపై రేషన్ కార్డు అప్లికేషన్ కూడా రాసి ఇవ్వొచ్చన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్ తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, జెడ్పీటీసీ, ఇతర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు .



# దూరం పాటించాల్సిందే



నమస్తే డాక్టర్. చలికాలం బాలింతలు, పసిబిడ్డల గురించి ప్రత్యేకంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. పాతతరం పాఠాలకు, కొత్తతరం పద్ధతులకు ఎంతో అంతరం ఉంటున్నది. ఈ పరిస్థితుల్లో కొత్తగా మాతృత్వాన్ని ధరించినవాళ్లు ఆహార, విహారాల్లో ఎలాంటి మార్పులు చేసుకోవాలి?

ప్రసవమైన ఆరు వారాల వరకూ బాలింతగా పరిగణిస్తాం. బాలింతలు చలికాలంలో కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిందే. పసి బిడ్డనూ ఈ సమయంలో భద్రంగా చూసుకోవాలి. ఒకప్పుడు పురిటి గదిలోకి ఎవరూ వెళ్లేవారు కాదు. పసిబిడ్డను ముట్టుకునేవాళ్లు కూడా కాదు. అది మంచి పద్ధతి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందరూ తల్లీబిడ్డలను తాకుతున్నారు. దీనివల్ల వీళ్లు జబ్బుల బారిన పడే అవకాశం ఎక్కువ. మామూలుగా బాలింతలకు రోగ నిరోధక శక్తి చాలా తక్కువ. అందువల్ల, తలగుడ్డలాంటివి కట్టుకోవడం ద్వారా చల్లగాలి సోకకుండా జాగ్రత్తపడాలి. ఈ సమయంలో న్యుమోనియాలాంటివి సోకితే చాలా ప్రమాదం. బాలింతలు కాచి చల్లార్చిన నీళ్లే తాగాలని చెబుతుంటారు. అలా తాగడం కష్టమే. దీంతో తాగాల్సినన్ని నీళ్లు తాగరు. దీనికితోడు, నీళ్లు ఎక్కువ తాగితే పొట్ట వస్తుందన్న అపోహ ఉంది. అందువల్ల కాచి చల్లార్చినవే కాదు, శుభ్రమైన నీళ్లూ ఎక్కువగా తాగాలి. అలాగే, ఆరువారాల లోపు పసిబిడ్డను నిరంతరం వెచ్చగా ఉంచాలి. మనకు భిన్నంగా వాళ్ల శరీరంలో ఉండే బ్రౌన్ ఫ్యాట్ త్వరగా కరిగిపోతుంది. అందువల్ల చలి వాతావరణానికి లోనైతే గబగబా శరీరం చల్లబడిపోయే హైపోథార్మియా%ా% అనే ప్రమాదకర పరిస్థితి తలెత్తవచ్చు. అందుకే ఈ సమయంలో గోరువెచ్చని నీళ్లలో వస్త్రాన్ని ముంచి ఒళ్లు తుడిస్తే చాలు. స్నానం చేయించినా ఎండపడ్డాకే. చలిగాలికి ఎక్కువగా తిప్పకూడదు. మూత్రానికి వెళ్లినా, దొడ్లోకి పోయినా వెంటనే డైపర్ మార్చాలి. ఈ జాగ్రత్తలు శ్రద్ధగా పాటిస్తే చలికాలం సమస్యలను సులభంగానే దాటేయొచ్చు.

# మనసు తెలిసిన వైద్యురాలు

వైద్య రంగంలో స్పెషలైజేషన్ చేయాలి అనుకున్నప్పుడు మానసిక శాస్త్రాన్ని



ఎంచుకున్నారు కన్నడ వనిత ప్రతిమ మూర్తి. కానీ అది తనకు నప్పుతుందా, అందులో రాణించగలనా అనే సందేహం కలిగింది. ఆ విషయం తెలుసుకునేందుకు మూడు నెలల పాటు సీరియస్‌గా చదివారు. ఆ తర్వాతే, మానసిక వైద్యురాలిగా స్థిరపడాలని నిర్ణయించుకున్నారు. మూడు నెలల గడువు కాస్తా మూడు దశాబ్దాల ప్రయాణంగా మారింది. మానసిక శాస్త్రంలో నిష్ణాతురాలిగా ఐక్యరాజ్య సమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాపలు ప్రతిష్ఠాత్మక వేదికలపై పనిచేశారు ప్రతిమ.ఆ తర్వాత, బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్‌లో చేరారు. ఇది దేశంలోనే అతిపెద్ద మానసిక వైద్యశాల. ఆమె ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం రెండేండ్ల క్రితం డైరెక్టర్‌గా నియమించింది. నిజానికి, ఆ సమయంలో కొవిడ్ వల్ల పరిస్థితులు అల్లకల్లోలంగా ఉన్నాయి. నిమ్‌హాన్స్‌లోని రోగుల మానసిక ఆరోగ్యాన్నే కాదు.. కొవిడ్ ప్రభావాన్నీ ఎదుర్కోవాల్సిన గడ్డుకాలం. అయినా నిబ్బరంగా సంస్థను నడిపారు ప్రతిమ. మద్యపాన డీ–ఎడిక్షన్ ప్రక్రియలో తను సిద్ధహస్తురాలు. 'మొదట్లో వ్యసనం నుంచి ఓ వ్యక్తిని బయటికి తీసుకురావడం అసాధ్యంగా అనిపిస్తుంది. కానీ అంతిమ ఫలితం తర్వాత, ఆ శ్రమంతా మాయమైపోతుంది' అంటారు డాక్టర్ ప్రతిమ మూర్తి.

## రంగుల రాణి పీచ్ ఫిజ్!

ప్రతి ఏడాదికి ఓ అధికారిక రంగు. ఆ రంగుకు తనదైన హంగు. మూడువందల అరవై ఆరు రోజులూ (లీపు సంవత్సరం) ఆ వర్ణానిదే ఆధిపత్యం. డిజైనర్లు ఆ వన్నెకే ఓటేస్తారు. మాడల్స్ ఆ రంగు కోకలు చుట్టుకుని సీతాకోక చిలుకల్లా మెరిసిపోతారు. సౌందర్య ప్రియుల వార్డ్‌రోబ్ రాత్రికి రాత్రే.. పాత రంగుల్ని వదిలించుకుంటుంది.

పీచ్ ఫిజ్ వర్ణపు చీరలు, బ్లౌజ్‌లు, స్కర్ట్‌లు.. సగర్వంగా వచ్చి చేరతాయి. ఆభరణాల తయారీ సంస్థలు కూడా ఈ ఏటి మేటి రంగును నగలలో ఎలా జోడించాలా అని బుర్ర బద్దలుకొట్టుకుంటారు. ఆ లెక్కన ఈ ఏడాది పీచ్ ఫిజ్ రంగుదే రాజ్యం. ఈ రాచ వన్నె ఆశావాదం, సృజనాత్మకత మోసుకొస్తుందని వర్ణ విశ్లేషకుల నమ్మకం.



# తనచుట్టూ ఉన్న పరిసరాలను తన ఆత్మలాగే స్వచ్ఛంగా ఉంచుతున్నదా పారిశుద్ధ్య కార్మికురాలు

ఆమె పేరు దేరంగుల నారాయణమ్మ. కొండలు పగలేసి, బండలు తవ్వే వడ్డెర వృత్తిలో ఒడలు వంచి పనిచేసేది. ఖాళీ సమయంలో తీర్థయాత్రలు చేస్తూ దేశమంతా తిరిగేది. కానీ, ఎక్కడా దేవుడు కనిపించలేదు. గుడిలో లేని పరమాత్మ దేహంలో ఉన్నాడని అర్థమైపోయింది. అంతే, కర్మయోగిగా మారింది. తనలోని దేవుడిని ఆరాధిస్తూ, తనచుట్టూ ఉన్న పరిసరాలను తన ఆత్మలాగే స్వచ్ఛంగా ఉంచుతున్నదా పారిశుద్ధ్య కార్మికురాలు. బంజారాహిల్స్‌లోని ఓ ఖరీదైన కాలనీ ఆమె చీపురు చప్పుళ్లతోనే మేల్కొంటుంది. అక్కడి వీధులు ఆమె చెమటతో స్నానం చేస్తాయి. ఆమె పాదధూళిని పౌడరులా రాసుకుంటాయి. నిండైన నిబద్ధతతో 'జాతీయ కర్మచారి అవార్డు-2024' గెలుచుకున్న నారాయణమ్మ బతుకు ప్రయాణం ఆమె మాటల్లోనే..



బావులు తవ్వినం. బావులకు తెట్టెలు కట్టినం. (బాయితెట్టె).. భూములకు రాతిగోడలు కట్టినం.. మా ఆయన సివిల్ కాంట్రాక్టర్. ఎటు పనికి పోయినా 100 మందిమి పోతుండె. పనిలేకుంటే మేమిద్దరం తీర్థయాత్రలు చేసేది. దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ తిరిగొచ్చినం. శ్రీలంకకూ పోయొచ్చినం. పిల్లలు పుట్టాక వాళ్లని కూడా తీస్కపోయినం. దేవుని అనుగ్రహం దొరుకు తుందని 20 ఏండ్లు యాత్రలు చేశినం. పోని తీర్థం లేదు. సూడని గుడి లేదు. ఆ ఖర్చులకే అంతా పోయింది. ఏమీ మిగల్లే. ఏడ చూశినా మనిషి కట్టిన గుడి.. మనిషి చెక్కిన విగ్రహమే. మనిషే దీపం పెట్టాలె. 'శిలను ప్రతిమ జేసి చీకటింటను బెట్టి.. మొక్కుదురేల వెర్రి మూరు?లారా%ా% జీవులందె కాని శిలలందు లేడయా విశ్వదాభిరామ వినురవేమ' అని వేమన యోగి చెప్పినట్టు రాతి విగ్రహాలల్ల దేవుడు లేడని తెలిసొచ్చింది. జమ్మికుంట దగ్గరున్న శ్రీరాములపల్లి పోయి గురుబోధలో చేరినం. నిత్యానంద రాజేశ్వరార్యులు, విమలాంబ వద్ద శిష్యరికం చేశినం. అప్పటి నుంచి నా పేరును నిశ్చలాంబ దేరంగుల నారాయణమ్మగా మార్చుకున్న. ఆధ్యాత్మిక చింతనతో జీవిస్తున్న. పనిలో పరమాత్మను చూస్తున్న.

### గుంటెడు జాగ కోసం..

మా సొంతూరు రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్. మా ఆయన ఉన్నప్పుడే హైదరాబాద్ వచ్చినం. ఆడా ఈడా ఉన్నం. ఆఖరికి వినాయక నగర్ బస్తీ పడుతుందంటే వచ్చి గుడిసె ఏసుకున్నం. ఈ బస్తీలో ఫస్ట్ గుడిసె మాదే. పనిచేసే రోజుల్లో మా ఆయన బాగా తాగెటోడు. లివర్ పాడైంది. దవాఖానకు పోతే క్యాన్సరన్నరు. మూడేండ్లు బాధలువడ్డం. కొడుకు, బిడ్డని ఊళ్ల ఉంచి ఏడాది ఉస్మానియా దవాఖానల ఉన్నం. అంత కష్టపడ్డా బతకడన్నరు. ఇంటికి తీస్కపోయిన. 15 రోజులకు సచ్చిపోయిండు. సావు దినాలు అయినయ్. అప్పులున్నయ్. వినాయక నగర్ (ఫిల్మ్ నగర్‌లో) గవర్నమెంట్ ఇచ్చిన 50 గుంటల జాగ, అందులో చిన్న గుడిసె ఉన్నది. లీడర్లు కమిషన్ల కోసం జాగా అమ్మాలని ఒత్తిడి చేసింద్రు.నేనే అమ్మి అప్పులు తీర్చిన. ఇంకో జాగా చూపిస్తమంటే లీడర్లని నమ్మి వాళ్ల చేతిల డబ్బులు పెట్టిన. రెండేండ్లయినా జాగా రాలే. వాళ్ల మీద కేసు పెట్టిన. నారాయణమ్మకు న్యాయం చేయాలని పేపర్ల వార్త వచ్చింది. ఆర్డీవో లక్ష్మి మేడం నా సమస్య తీర్చమని చెప్పింది. ఎమ్మార్వో చంద్రకళ మేడం, వీఆర్వో వచ్చి.. ఖాళీ జాగా చూపిస్తే ఇస్తమన్నరు. అక్కడ ఒక బోడు ఉంటె సూపించిన. బండల్ని బ్లాస్ట్ చేపించిన. చెట్లన్నీ కొట్టిపిచ్చిన. సదును చేయించి చిన్న గుడిసె వేసుకున్న. ఆ జాగా మీద కూడా లీడర్ల కన్నువడ్డది. కంటిమీద కునుకు లేకుండ జేసింద్రు. పట్టా రాకుండ చేసిన్రు. అయినా గుడిసె ఏసుకుని ఆడనే ఉంటున్న.

### పాటతో పాపులర్

గిదిగో గీ చిన్న కాంట్రాక్ట్ ఉద్యోగం చేసుకుంట బతుకుతున్న. నెలకు 14 వేలు చేతిల పడుతయ్. కొడుకు లారీ డ్రైవర్ పని చేస్తున్నడు. నా బిడ్డ నా లెక్కనే స్వీపర్. ఫిల్మ్‌నగర్‌ల (బాల్‌రెడ్డి నగర్) ఉంటాంది. పొద్దునే లేసుడు. రోడ్లు ఊడ్వనీకి పోవుడే నా పని. బంజారాహిల్స్ రోడ్ 12, వేమిరెడ్డి ఎన్‌క్లేవ్ ఏరియాల పని చేస్తున్న. యూట్యూబ్‌లల్ల ఈ మధ్య చానా మంది పాటలు పాడతున్నరు. నాకు పాటలు, తత్వాలు, పద్యాలు వస్తయ్. నేనూ పాడతా అని ఓ ఛానల్ వాళ్లతోని అంటే పాడమన్నరు. పాడితే.. మస్త్ పాపులర్ అయిన.అయి జూసి లోకమంతా ఎరుకయ్యింది. ఇంకొన్ని ఛానళ్లు వచ్చినయ్. మున్సిపాలిటీ ఆఫీసర్లంతా మన డిపార్ట్‌మెంట్‌ల ఇంత టాలెంట్ ఉన్నోళ్లున్నరని మస్త్ ఖుషీ అయింద్రు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సార్ నన్ను పిలిచి సన్మానం చేసిండు. పోలీసోళ్లు డీజీపీ ఆఫీసుకు తీస్కపోయింద్రు. అక్కడ పెద్ద సారు.. వందల మంది పోలీసుల ముందు నాకు సన్మానం చేసిండు. ఢిల్లీల అవార్డు ఇస్తమని ఆఫీసర్లు పిలిచింద్రు. 24వ తారీఖున పోతున్న. జెండా వందన రోజున అవార్డు అందుకుంట.

### పనిలోనే నేను.. పరమాత్మను చూస్త!

మా అమ్మ స్వీపర్ పని చేస్తుండేది. ముసల్దయినంక ఎందుకీ కష్టమని మా తమ్ముడు వద్దన్నడు. 'బిడ్డా నా పని నువ్వు తీసుకో' అని మా అమ్మ నన్ను ఈ పనిల వెట్టింది. అట్ల వచ్చి 22 ఏండ్ల నుంచి రోడ్లు ఊడ్చుకుంట బతుకుతున్న. ఏ పని సేసినా భగవంతుడిని మరువలే. పొద్దుగాల మూడు గంటలకు లేస్త. ముఖం కడిగి, స్నానం చేసి, అనుష్ఠానం చేస్త. తర్వాత ధ్యానం. ఇగ చాయ్ చుక్క తాగి పనికి బయలెల్లుత.

# లొకేషన్ షేరింగ్ కోసం గూగుల్ మ్యాప్స్‌లో న్యూ ఫీచర్.. అదెలా పని చేస్తుందంటే..?!

ఎనం సుదూర ప్రాంతాలకు వెళుతున్నప్పుడు ఆయా ప్రాంతాలకు వెళ్లే రూట్లు, షార్ట్ కట్ మార్గాలను తెలుసుకోవడానికి సెర్చింజన్ గూగుల్ తన గూగుల్ మ్యాప్స్ అందుబాటులోకి తెచ్చింది. రూట్ మ్యాప్‌పై రియల్ టైం లొకేషన్ షేరింగ్ వసతులు అందిస్తుంది. గూగుల్ అందించే రియల్ టైం లొకేషన్ చేయాలంటే తప్పనిసరిగా వాట్సా వంటి మరో యాప్ మీద ఆధార పడాల్సిందే. ఇక నుంచి ఇటువంటి ఇబ్బందులకు తెర దించుతూ కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది గూగుల్ మ్యాప్స్. ఈ ఫీచర్ సాయంతో ఏ ఇతర యాప్స్ లేకుండా కేవలం సాధారణ మెసేజ్ తో రియల్ టైం లొకేషన్ షేర్ చేయొచ్చు.వాట్సాప్‌లో రియల్ టైం లొకేషన్ మెసేజ్ పంపే ఫెసిలిటీలో 15 నిమిషాలు, 8 గంటలు.. సదరు లొకేషన్ షేర్ అవుతుంది. కొత్త ఫీచర్‌లో లొకేషన్ లిమిట్ ఆప్షన్ ఉండొచ్చు. వద్దనుకున్నప్పడు షేరింగ్ ఆప్షన్ నిలిపేయొచ్చు. ఆండ్రాయిడ్ ఫోన్




వినియోగదారుల్లో చాలా మంది వాట్సాప్ యాప్ వాడరు. అటువంటి వారికి ఈ ఫీచర్ ఉపకరిస్తుంది. మీరు లొకేషన్ షేర్ చేయాలన్నా సంబంధిత వ్యక్తి ఫోన్‌లో గూగూల్ మ్యాప్స్ లో లాగిన్ అయి ఉండాలి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

## నడుమందాలతో సెగలు పుట్టిస్తున్న సోనియా బన్సాల్..





## త్రివిక్రమ్ మల్టీ స్టారర్

త్రివిక్రమ్ శ్రీనివాస్, సూపర్ స్టార్ మహేశ్‌బాబు కాంబోలో వస్తున్న 'గుంటూరు కారం' ఈ సంక్రాంతికి సందడి చేయనున్నది. ఈ నెల 12న విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో త్రివిక్రమ్ బిజీగా ఉన్నారు. 'గుంటూరు కారం' తర్వాత త్రివిక్రమ్.. అల్లు అర్జున్‌తో సినిమా చేయాల్సి ఉంది. ఇప్పటికే ఈ విషయాన్ని హారిక–హాసిని సంస్థ అధికారికంగా ప్రకటించింది కూడా. అయితే త్రివిక్రమ్ గురించి తాజా వార్త ఒకటి చక్కర్లు కొడుతున్నది. బన్నీ ప్రస్తుతం 'పుష్ప–2'తో బిజీగా ఉన్నారు.



## అందుకే సినిమాలకు విరామం!

మలయాళ భామ సంయుక్తమీనన్‌ను టాలీవుడ్‌లో అదృష్ట నాయికగా అభివర్ణిస్తారు. 'భీమ్లానాయక్'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ సొగసరి..అనంతరం బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే 'డెవిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తాజాగా ఈ అమ్మడి పెళ్లికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఏడాదిలో పెళ్లిపీటలెక్కే ఆలోచనలో ఈ అమ్మడు ఉందని..అందుకే కొత్త సినిమాలను అంగీకరించడం లేదని వార్తలొస్తున్నాయి. అయితే సంయుక్తమీనన్ సన్నిహితులు మాత్రం అవన్నీ సోషల్‌మీడియాలో వస్తున్న పుకార్లు మాత్రమేనని, బిజీ షెడ్యూల్‌కు కాస్త విరామం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కొత్త ప్రాజెక్ట్‌లను అంగీకరించడం లేదని చెబుతున్నారు. ఈ పెళ్లి వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఈ భామ స్పందించాల్సిందేనని అభిమానులు కోరుకుంటున్నారు.



## పలాస హీరో 'శశివదనే' టీజర్ ముహూర్తం ఫిక్స్.!

'పలాస 1978' ఫేం రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'శశివదనే. కోమలీ ప్రసాద్ కథనాయికగా నటిస్తుంది. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాను తెరకెక్కుతుండగా.. సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌తో పాటు మ్యూజికల్ అప్‌డేట్ ఇవ్వగా ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు.

## మా ఊరు సిత్రాన్ని సూద్దాం

సుహాస్ హీరోగా నటిస్తున్న చిత్రం 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'. దుశ్యంత్ కటికనేని దర్శకుడు. కామెడీ డ్రామా కథాంశమిది. ఫిబ్రవరి 2న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో 'మా ఊరు..' అనే లిరికల్ సాంగ్‌ను మంగళవారం విడుదల చేశారు. రెహమాన్ రాసిన ఈ పాటకు శేఖర్‌చంద్ర స్వరాలను సమకూర్చారు. కాలభైరవ ఆలపించారు. 'రారో మా ఊరు సిత్రాన్ని సూద్దాం..ఇటు రారో ఈ బతుకు పాటను ఇందాం%ౕా%' అంటూ అర్థవంతంగా సాగిందీ గీతం. శివాని నాగరం, శరణ్యప్రదీప్, జబర్దస్త్ ప్రతాప్, గోపరాజు రమణ– తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: వాజిద్ బేగ్, సంగీతం: శేఖర్‌చంద్ర, రచన–దర్శకత్వం: దుశ్యంత్ కటికనేని.



## వరుణ్‌సందేశ్ కొత్త చిత్రం

వరుణ్‌సందేశ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఎమ్ 3 మీడియా నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా శ్రీఅద్యాన్త్ హర్ష దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ముహూర్తపు సన్నివేశానికి హీరో వరుణ్‌సందేశ్ క్లాప్‌నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..ఇప్పటివరకు తాను నటించిన సినిమాలకు పూర్తి భిన్నమైన కథాంశమిదని అన్నారు. థ్రిల్లర్ కాన్సెప్ట్ ఇదని. వరుణ్‌సందేశ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని దర్శకుడు అద్యాన్త్ హర్ష తెలిపారు. రఘు కారుమంచి, ప్రమోదిని, బలగం జయరామ్, వైవా రాఘవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అజయ్‌కుమార్, కథ, దర్శకత్వం: అద్యాన్త్ హర్ష.



# విజెఐటీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా..!



జనగామ, అక్షిత ప్రతినిధి:

రంగా రెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ గ్రామంలోని విజ్ఞాన్ జ్యోతి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు..ముందుగా ఎమ్మెల్యే పల్లాకు ఘనంగా కళాశాల యాజమాన్యం స్వాగతం పలికారు..అనంతరం కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు..అనంతరం జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆఫీసర్స్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

## ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కోసం కృషి చేస్తా ను

## జి హెచ్ ఎంసి కార్పొరేటర్మొ ద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి

బుధవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీని నియమించుకున్న సందర్భంగా కమిటీ సభ్యులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.మరియు కాలనీ అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది.స్పందించిన కార్పొరేటర్ అతి త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, పవిత్ర,ప్రధాన కార్యదర్శి మహేష్ గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగడి రైచూర్ లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



కొడంగల్, అక్షిత ప్రతినిధి :

కొడంగల్ నియోజకవర్గం లో అంగడి రైచూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకాన్ని ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని మిగిలిన వాటిని ప్రజా పాలన ద్వారా వినతులు తీసుకొని అర్హతులందరికీ వంద రోజుల్లో అమలు చేస్తామని కోడంగల్ ఎంపీపీ ముద్దప్ప అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రజల వద్దకే పాలను తీసుకొచ్చిన గొప్ప ప్రభుత్వం అని అన్నారు. ఆర్టీసీ బస్సులో గ్రామాల నుంచి ఉచిత ప్రయాణం వినియోగించుకోండి కొడంగల్ నుండి రుద్రారం వెళ్లే బస్సు సర్వీస్ ఒక సర్వీస్ మాత్రమే వస్తుంది అని అన్నారు.అంగడి రైచర్ టేక్లా కోడ్ రుద్రారం వాసులు స్కూల్ పిల్లలకు ఇబ్బంది అవుతుందని ఈ బస్సు అన్ని సర్వీసులు యధావిధిగా నడపాలని ఉన్నంత అధికారులకు కోరారు. ఈ కార్యక్రమాని పాల్గొన్న ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో పాండు, నందారం ప్రశాంత్ కుమార్,గ్రామ సర్పంచ్ గోవిందు, గోవిందు రాములు, కుమ్మరి నాగప్ప, గోడల రామ్ రెడ్డి, గ్రామపంచాయతీ రాజయ్య పాల్గొన్నారు.



# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ పూలే అధ్యయన వేదికలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ నీర్మాల రత్నం, పాల్గొని సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త, ఆడపిల్లకు చదువు అనే ఆలోచనే లేని కాలంలో చదువును వాడ వాడకు తీసుకెళ్లిన మహోనియురాలని కొనియాడారు. ఆ రోజుల్లో మహిళలకు



చదువు నేర్పించడం వల్లనే నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని, సావిత్రి భాయ్ పూలే స్పూర్తితో రానున్న రోజుల్లో బహుజన రాజ్యాధికారం కోసం మహిళలందరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జేరిపోతుల కుమార్,ఇరుగు మహేందర్, చిలుముల కృష్ణ,జేరిపోతుల మల్లేష్,జలగం ప్రవీణ్,పిల్లిట్ల నీలాద్రి, చేరుపల్లి కుమార్,ముస్త్యాల కృష్ణంరాజు,చిలుముల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామన్నపేట జెడ్పీటీసీ సభ్యురాలు పున్న లక్ష్మి జగన్మోహన్ హాజరై స్థానిక సర్పంచ్ ముత్యాల సుజాత రవి,వైస్ఎంపిపి నాగటి ఉపేందర్ లతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు సన్నాహకమైందని గెలిచిన వారం రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పేదవారి ఆరోగ్యానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రారంభించి నేడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల నుండి



దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేయడం ప్రజలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమను చూపుతున్నాయని గుర్తు చేశారు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పక్షపాతం లేకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమణి ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించారు కార్యక్రమంలో రామన్నపేట మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గాదె జలందర్ రెడ్డి,ఎంపిఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎదుగాని ఉపేందర్, ఉప సర్పంచ్ చల్ల అనిత సత్యప్రకాశ్,వార్డు సభ్యులు చలమల్ల గోవర్ధన్,నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, చిప్పలపల్లి సత్తయ్య, మండల స్థాయి అధికారులు,ఉద్యోగులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయరాలు సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా మహిళా మోర్చా ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి ఘన నివ్వాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు గా జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు బీజేపీ మైనారిటీ రాష్ట్ర నాయకులు షేక్ షరిపుద్దీన్ మాట్లాడుతూ సావిత్రిభాయ్ పూలే ఆశయాలను నేరవేర్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యాక్రమం లో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన



వెంకటరమణ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పిట్టల సూరిబాబు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్ సురేపల్లి జ్ఞానరత్నం మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు సయ్యద్ మోహినూద్దీన్ నాయకులు బాజా రామకృష్ణ తోగిటి నాగచారి కందరబోయిన గోపి పొలంపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని ప్రభుత్వాలను కోరారు. సావిత్రిబాయి పూలే కులమతాలకతీతంగా బాలికల విద్యా కోసం జ్యోతిరావు పూలే



గారి సహకారంతో పాఠశాలను స్థాపించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసినారు అని అన్నారు. ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి జానపాల కిషన్,టీ యస్ యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్,సోషల్ మీడియా కన్వీనర్ సిల్వర్ అనిల్ కుమార్,టి యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య,గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సుదర్శన్ రెడ్డి,విజయ,జారిన ,చైతన్య,సైదులు మండల నాయకులు చిన్న నర్సింహా ,కట్ట కృష్ణ, యం .డీ. నజీబ్,విజయ్ పాల్గొన్నారు.

# సఖీ జాతీయ మహిళ మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

## సఖిజాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో భద్రాచలంలో ఒక నిరుపేద తల్లిదండ్రులు లేని ఒక అభాగ్యురాలు పెళ్లికి ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల రైస్ బ్యాగులు నిత్యవసర వస్తువులు చీరలు గాజులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ కటిక పేదరికంలో ఉన్నవారికి సహాయం చేయడం సఖీ జాతీయ మహిళా మండలి యొక్క ప్రధాన ఉద్దేశం అని అదేవిధంగా తినే తిండి కట్టే బట్ట లేని వారిని సఖి జాతీయ మహిళా మండలి అన్ని రకాలుగా ఆదుకుంటుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలియజేశారు.అదేవిధంగా మహిళా సమస్యలను పరిష్కరించడంలో సఖీ జాతీయ మహిళా మండలి ముందు ఉంటుందని నిరంతరం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అనాధ శరణాలయాలలో వృద్ధాశ్రమాలలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ ఇటికాల మాధవి నేషనల్ జనరల్ సెక్రటరీ రాగం కుసుమ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాలోతు సువర్ణ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షమీం నేషనల్ ప్రోగ్రామింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల వర్తింపే ప్రభుత్వ లక్ష్యం

## రేషన్ కార్డు లేకున్నా పథకాలకు అర్హులే

## ప్రజపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నీర్నేముల వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, అభయ హస్తం 5 గ్యారెంటీ పథకాలను పొందాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి పేద వానికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందితాయని ఆయన తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 6 వరకు ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలను అందించడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి విజయవంతంగా ముందుకు పోతుందని తెలిపారు.

# భైరవునిపల్లిలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 193వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.సావిత్రి బాయి పూలే ఫోటో కి పూలతో నివాళ్ళు అర్పించారు. అనంతరం ఈ కార్యమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ ఐడియాలాజిస్ట్ పెద్దపాక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే దేశములో మహిళా పాఠశాల ను ఏర్పాటు చేసి చదువు నేర్పించిన మహిళా మూర్తి సామాజిక విప్లవానికి కి నంది పలికి మూఢనమ్మకాలుకు వ్యతిరేకంగా వితంతు వివాహలను ప్రోత్సహించిన గొప్ప సంఘ సేవకురాలిగా తన భర్త జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యాసోదిక్ సమాజ్ ద్వారా మహిళా ఎదురుకుంటున్న సమస్యలు పై పోరాటం చేసిన దీరావనితా సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో మరికంటి రమేష్ కళాకారుడు పెద్దపాక విజయ్ కుమార్ గోపి ఉపేందర్ మాతంగి రత్నం అంబేద్కర్ జగజీవన్ రావు యూత్ అధ్యక్షులు ముప్పిడి రమేష్ గండు సైదులు కుక్కల వెంకటేశ్వర్లు పెద్దపాక భాస్కరావు మల్లెబోయిన శ్రీను మాతంగి రాజా పొలంపల్లి నారాయణ పొలంపల్లి శ్రీను పాల్గోన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన సర్పంచ్ పరికపల్లి శ్రీను

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పండించే ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కంచు బీరయ్య సొసైటీ డైరెక్టర్ కృష్ణ సోల శ్రీను దాసరి వీరబాబు మరీకంటి వెంకటేశ్వర్లు జున్ను బిక్షం పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ఉద్యోగుల సంక్షేమానికి కృషి ...బత్తుల లక్ష్మారెడ్డి



వార్త 8లో




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం, 4 జనవరి 2024 పేజీలు : 8


## 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

# భారత్ : ప్రహ్లాద్ జోషి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని రావల్ కోల్, సైదోని గడ్డ తాండ గ్రామ పంచాయ తీలలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర లో పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి




వార్త 2లో



## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

వార్త 8లో

## టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా పోకల



వార్త 2లో

# ప్రజాపాలన ప్రతిష్టాత్మకం

**మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ఆరు వార్డులలో ప్రజా సభ నిర్వహిఒచడం జరుగుతుంది. ఈ సందర్భంగా బుధవా రం జనవరి 3, 2024 రోజున వార్డ్ నెం. 25 వార్డ్ నెం. 26 వార్డ్ నెం.27 వార్డ్ నెం.28 వార్డ్ నెం. 29 వార్డ్ నెం. 30 వార్డులలో వార్డు సభ కార్యక్రమము నిర్వహిఒచడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు వార్డ్ నెం.25 అబ్బాసియా కాలనీలోని అంగన్వాడి సెంటర్ దగ్గర నిర్వహించిన ప్రజాసభ కార్య క్రమంలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా వార్డ్ నెం.26 గాంధీ పార్క్, వార్డ్ నెం.27 షేర్ బంగ్లా, వార్డ్ నెం.28 ...మిగతా 2లో



## అయోధ్య శ్రీ రామజన్మభూమి అక్షింతల వితరణ మహోత్సవం

వార్త 8లో



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**

వార్త 2లో



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వార్త 7లో

# 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ : ప్రహ్లాద్ జోషి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని రావల్ కోల్, సైదోని గడ్డ తాండ గ్రామ పంచాయతీలలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర లో పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి, అక్షిత ప్రతినిధి :**



దేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న ఈ సమయంలో, మనం వికసిత భారత్ సంకల్ప యాత్ర నుజరుపుకుంటున్నామని, 2008, 09 సమయంలో భారత్ ఆర్థిక వ్యవస్థని 5 బలహీన ఆర్థిక వ్యవస్థ లో ఒకటిగా చూసేవారని, ప్రధాని మోదీ సమర్థ పరిపాలన ఫలితంగానే బలమైన 5 ఆర్థిక వ్యవస్థ లలో ఒకటిగా నేడు దేశం నిలిచిందని కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రావల్ కోల్, సైదోని గడ్డ తాండ గ్రామ పంచాయతీలలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర లో మంత్రి పాల్గొన్నారు.కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన సమాచార డిజిటల్ వాహనాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పదేళ్ల పాలనలో భారత్ ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించిందని, దేశ ఆర్థిక పరిస్థితి మారుతోంది, దాని ఫలం ప్రతీ పేదవాడికి చేరువవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు.కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు, లబ్ధిదారుల విజయగాథను 'వికసిత భారత్ సంకల్ప యాత్ర' చెబుతోంది. ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు పథకం ప్రయోజనాలను పొందని వారికి అందజేయడమే ఈ డిజిటల్ వాహనం ఉద్దేశమని ఆయన తెలియజేశారు.తెలంగాణ కు అందించిన నిధుల గురించి మంత్రి మాట్లాడుతూ,గ్రాంట్ ఇన్ ఎయిడ్ లో రాష్ట్రానికి రూ.2.5 లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందని, రహదారుల అభివృద్ధికి రూ.93000 కోట్లు, రైల్వే ల అభివృద్ధికి గత 5 సంవత్సరాలలో రాష్ట్రానికి రూ.4500 కోట్లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.పిఎం ఉజ్వల యోజన ద్వారా 10 ఏళ్లలో 9.5 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం జరిగిందని, దీని వల్ల దేశంలో మనం పొగ రహిత వంటిల్లు చూస్తున్నాం. గ్యాస్ మన దగ్గర ఉత్పత్తి బాగా తక్కువగా ఉంది.మనం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం కానీ పిఎం ఉజ్వల ద్వారా రూ 600 కే మోదీ ప్రభుత్వం అందజేస్తుంది. మన ఇరుగు పొరుగు దేశాలలో ఇంత చౌకగా దొరకవు. కేవలం ప్రధాన మంత్రి ద్వారా నే ఇది సాధ్యం అయ్యింది గ్రామాలకు నీటి సరఫరా చేయాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీలది, రాష్ట్ర ప్రభుత్వానిది ... కానీ ప్రతీ గ్రామాన్ని చేరుకోవడానికి హర్ ఘర్ నల్ జల్ , జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేశారు.80 కోట్ల మందికి ప్రతీ నెలా 5 కిలోల బియ్యం 5 సంవత్సరాల క్రితమే ప్రారంభమైంది. చిన్న వ్యాపారాలు చేసే వారికి ఎలాంటి గ్యారంటీ లేకుండా రుణాలు ఇవ్వడం సులభతరం చేసింది మోదీ ప్రభుత్వం.వీధి వర్తకులకు పీఎం స్వానిధి ద్వారా రుణాలు మంజూరు చేసి వారి ఉన్నతికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రతి పథకం ప్రతీ ఇంటికి చేరుకోవాలనే లక్ష్యం తో మోదీ గ్యారంటీ వ్యాన్ వికసిత భారత్ సంకల్ప యాత్ర ద్వారా అందరికీ చేరుకుంటుంది.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## హనుమకొండ కలెక్టర్ సీక్తా పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండ నక్కలగుట్ట లోని వాటర్ ట్యాంక్ వద్ద అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణకు ప్రజాపాలన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించనున్న పథకాలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను ఈనెల 6వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తు పత్రంలో సరైన వివరాలను నింపి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లను జత చేసి వార్డు సభ, గ్రామసభల్లో అందజేయాలన్నారు. దరఖాస్తు ఫారాలు సరిపోను ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని ఒకవేళ ఇంకా అవసరమైతే దరఖాస్తు ఫారాలను సిద్ధం చేస్తామన్నారు. ప్రజా పాలన కౌంటర్ల వద్ద దరఖాస్తు ఫారాలను తీసుకోవచ్చని ప్రజలకు సూచించారు. దరఖాస్తు పత్రం నింపేటప్పుడు ఏవైనా సందేహాలు ఉంటే ప్రజా పాలన కౌంటర్ల వద్ద హెల్ప్ డెస్క్ ల వద్ద ఉండే అధికారులను అడగవచ్చునని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించే జనవరి ఆరో తేదీ వరకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన నిర్వహించే ఒక్కో వార్డు సభలో దరఖాస్తుదారులనుండి పత్రాలను స్వీకరించేందుకు పది కౌంటర్ల వరకూ ఏర్పాటు చేశామని అన్నారు. కౌంటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి ఎప్పటికప్పుడు దరఖాస్తు లను స్వీకరిస్తున్నారని దీంతో జనం ఎక్కువగా ఉండడం లేదని, కావున హడావుడి లేదని, ప్రశాంత వాతావరణం ఉన్నందున సరైన వివరాలతో దరఖాస్తు పత్రాన్ని నింపి వార్డు సభలు నిర్వహించే కౌంటర్ల వద్ద ప్రజలు అందజేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు ఫారం ఇవ్వడం జరిగిందని, దానిలోనే అభయ హస్తం గ్యారెంటీలకు సంబంధించిన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గడువు తేదీనాటికి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ గా పోకల

**గరిడేపల్లి, అక్షిత న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో అత్యున్నతమైన టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ గా పోకల వెంకటేశ్వర్లు నియామకం హర్షనీయం. తెలంగాణ మలిదశ పోరాట ఉద్యమంలో అత్యంత క్రియాశీలకమైన పాత్ర నిర్వహించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే తనదైనటువంటి చెరగని ముద్ర వేసినటువంటి వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవం. నాడు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా, హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించి, నేడు భారతీయ జనతా పార్టీ పేట జిల్లా ఉపాధ్యక్షుడిగా, పెన్ పహాడ్ మండల ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారు. అతడి అంకితభావం , నిస్వార్థ రాజకీయ జీవితానికి గుర్తింపుగా నేడు ఈ పదవి వివరించడం శుభ పరిణామం. ఇందుకు సహకరించిన గురువర్యులు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, తన వెన్నంటి సహకరించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాపాలన ప్రతిష్టాత్మకం





(మొదటి పేజీ తరువాయి)

యాదవ సంఘం, వార్డ్ నెం. 29 లైన్ వాడి అర్బన్ హెల్ప్ సెంటర్ దగ్గర మరియు వార్డ్ నెం.30 కమ్యూనిటీ హాల్ లలో వార్డు సభ కార్యక్రమంలో కమిషనర్ గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డ్ ఆఫీసర్లు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించా రు. కొత్త రేషన్ కార్డుల గూర్చి ప్రభుత్వం వద్ద నుంచి ఎటువంటి ఫార్మేట్ రాలేదని, వాట్సఅప్ లలో వచ్చే ఫార్మేట్ ను ప్రజలు ఎవరు నమ్మొద్దని స్పష్టం చేశారు.ఎటువంటి జిరాక్స్ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు ఫారాలను తీసుకోవద్దని పేర్కొన్నారు.అందుబాటులో కావలసినన్ని దరఖాస్తులను ఉంచామని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు మరియు మున్సిపల్ కార్యాలయ పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి...**



సామాజిక సంఘ సేవకురాలు భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193 వ, జయంతి వేడుకలు తుంగతుర్తి గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఘనంగా జరిగాయి. బుధవారం కళాశాల ప్రిన్సిపల్ పి. నీలారాణి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అక్షరాలు దిద్దించి మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. బడుగుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి ఆధునిక భారత చరిత్రలో ధృవతార ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పోరాడిన మహిళా చైతన్య మూర్తి సామాజిక ఉద్యమకారిణి అని అన్నారు. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలను రూపుమాపటానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్నారు. వారి మార్గదర్శకత్వంలో ఆడపిల్లల మైన మనం వారి అడుగుజాడల్లో నడిచి వారి చైతన్య స్ఫూర్తిని ఇనుమడింపజేయాలన్నారు. విద్యార్థి దశలో ఉన్నటువంటి మీరు కూడా వారి యొక్క ఉన్నత స్ఫూర్తిని సమాజానికి చాటాలని ఉపాధ్యాయురాలు జోష్ణ పరిమళ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవిత, జ్యోత్స్న, పరిమళ రమాదేవి, ప్రవళిక ,వేణు గోపాల్, లావణ్య ,విజేత ,రజిని, స్వరూప ,ప్రమీల, వసంత, స్వప్నారాణి, నాగరాణి, భవాని సరిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి సక్సెస్ సాధించాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీస్,,రెవెన్యూఎక్సైజ్,రవాణా,వాణిజ్య పన్నుల శాఖ,ఇన్ కమ్ టాక్స్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో చాంబర్లోపోలీస్, రెవెన్యూ ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నుల శాఖ,ఇన్ కమ్ టాక్స్ శాఖల అధికారులతో కలిసి జిల్లా ఇంటలి జెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో పని చేయాలన్నారు. అందుకోసం జిల్లాలోని పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.గత ఎన్నికల సందర్భంగా ఎక్కువగా నగదు,ఇతరత్రా పట్టు బడిన ముసు గోడ్,ఆంధ్ర రాష్ట్రం తో సరిహద్దు ఉన్న మిర్యాలగూడ లను ఎక్స్పెండి చర్ సెన్సిటివ్ గా గుర్తించాలని అన్ని శాఖల అధికారులు చర్చించి ఎన్నికల కమిషన్ కు ప్రతి పాదనలు పంపించాలని నిర్ణయించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాతచెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసి గట్టి నిఘా ఉంచాలని,,అక్రమ మద్యం నియంత్రణ అనేక అంశాలపై చర్చించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదే విధంగా సరిహద్దు జిల్లా పాలన అధికారులతో కూడా సమన్వయం చేసుకోవాలని అధికారులను కోరారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పార్లమెంట్





ఎన్నికల నిర్వహణ కొరకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, ఆర్డివోలు, పోలీస్,ఎక్సైజ్,ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పారదర్శకత పాలనే ప్రభుత్వ లక్ష్యం

## మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి, అక్షితప్రతినిధి:**




గతప్రభుత్వపాలనకుభిన్నంగానేడుకాంగ్రెస్ ప్రభుత్వంప్రజలకు పారదర్శకపాలనందించాలనే సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమానికి స్వీకారంచుట్టిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో ప్రసిద్దిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని గ్రామంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్ర మంలోఆయనపాల్గొన్నారు. ఈ సందర్బంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లుగా ఏఒక్కరికి రేషన్ కార్డులు, ఇల్లుగానీ మంజూరు చేయలేదని ఆరోపించారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వంఅర్హులైన పేద ప్రజలందరికీఆరు గ్యారెంటీలు అందించేందుకు అభయహస్తం ప్రజాపాలనకార్యక్రమంప్రవే శపెట్టడంజరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో కలిసి గ్రామంలో నిర్మించిన చెక్ డ్యాం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత కృపయ్య తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో అవిరెండ్లజానయ్య, సర్పంచి అంకెపాక రాజు, సిద్దు, వార్డుసభ్యులు కందుకూరి సుదర్శన్ అంకెపాక శ్రీనివాస్ నకిరేకంటి కిరణ్ కుమార్, గడ్డం శ్రీనివాస్, కందుకూరి వీటి,జాన్ రెడ్డి, నారాబోయిన సతీష్, బత్తుల సురేష్,అంకెపాక బాబు, మాజీ ఎంపీటీసీ అంకె పాక సైదులు, పుట్టల శ్రీనివాస్,నర్సింగ్ వెంకన్న, భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం: ఎమ్మెల్యే




**అక్షిత, చిట్యాల**

నకిరేకల్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో సరిపడా నిధులు లేక అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయ న్నారు. గ్రామాల్లో కేవలం శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలే దర్శనమిస్తున్నాయి తప్పా చేసిన పనులు ఏమి కనిపించడం లేదని ఎద్దేవ చేశారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత, జడ్పిటిసి సుంకరి ధనమ్మ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు, ఎంపీడీవో బి.లాజర్, తాసిల్దార్ దశరథ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాపాలన ఐదో రోజు 3,160 దరఖాస్తులు...ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని ఐదు గ్రామాల్లో బుధవారం జరిగిన ప్రజాపాలనకు 3,160 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. మండలంలోని లావుడితండా గ్రామపంచాయితీలో జరిగిన ప్రజాపాలన నిర్వహణ అధికారులైన తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఏఈ ఆదినారాయణ388 దరఖాస్తులు స్వీకరించారు, జంకుతండాలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎస్ఏ సిహెచ్. భరద్వాజలు 735 దరఖాస్తులు, కిష్టపురంలో ఎంపిఓ వీరారెడ్డి, డిటి రఘులు 374 దరఖాస్తులు, సుబ్బారెడ్డి గూడెంలో 435 దరఖాస్తులు ఎంపి సూపరింటండెంట్ పి. కరుణాకర్ రావు, ఏపిఓ కళావతి తీసుకున్నారు, అన్నారంలో 640 దరఖాస్తులను ఏఇ మౌనిక, ఎపిఓ కృష్ణమూర్తి స్వీకరించారనీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు సుజాత అర్జున్, రవీందర్ నాయక్, కార్యదర్శి ప్రశాంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మాలోతు రజినీ, సరోజ, దశరథ నాయక్? రమి, బాలాజీ, రమేష్ దాస్యలు పాల్గొన్నారు.



# కార్పెంటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మంలో కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కాంగ్రెస్ పార్టీ యువనేత తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు బాణాల వీర బ్రహ్మాచారి ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజ కుమార్ కోశాధికారి తాటికొండ రవీంద్ర చారి మరియు గౌరవాధ్యక్షులు గౌరవ సలహాదారులు కొమరగిరి రామాచారి దేశరాజు వెంకటేశ్వర్లు అనుగోజు శ్రీనివాసరావు గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహ రావు 19వ డివిజన్ కార్పొరేటర్ శాఖమూరి వెంకన్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పివికే. శాస్త్రి లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నగర అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. ఈ సంధర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కార్పెంటర్స్ అసోసియేషన్ కార్యాలయం కోసం 500 గజాల స్థలం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఖమ్మం నగరంలో కార్పెంటర్స్ కి ఇందిరమ్మ ఇల్లు 10 లక్షల వరకు ప్రమాద బీమా బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించాలని గౌరవ అతిధులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్ కు విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్కు ఘట్కేసర్ ఎంపీపీ బహిరంగ లేఖ



**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 3**

ఉప్పల్ నుంచి ఘట్కేసర్ యాదాద్రి వరకు మెట్రో రైలును పొడిగించాలని మేడ్చల్ ఘట్కేసర్ స్థానిక ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కోరారు ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డికి బుధవారం బహిరంగ లేఖ రాశారు హైదరాబాద్ ఈస్ట్ గా పిలవబడే బోడుప్పల్, పీర్జాదిగూడ, నాచారం, ఘట్కేసర్, చెంగిచెర్ల, నారపల్లి తదితర ప్రాంతాలు అర్బనైజేషన్ కారణంగా ఎంతో అభివృద్ధిని సాధించాయని పేర్కొన్నారు.

# కొమ్మూరి తన పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యల కోసం కృషి చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లారెడ్డి**

**చేర్యాల,జనవరి 3 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల జనగామ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తన పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి హితువు పలికారు. బుధవారం చేర్యాల సిపిఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటినుండి నుండి ఇప్పటివరకు చేర్యాల ప్రాంత సమస్యలు పట్టించుకోకుండా అన్యాయాలు అక్రమాలకు తెగబడుతున్నారని అన్నారు. చేర్యాల రెవిన్యూ పట్టణ పరిధిలోని 984 సర్వేనెంబర్ లో దేవాదుల కెనాల్ కాలువ నిర్మాణం కోసం ప్రతాపరెడ్డి 12.25 గుంటల భూమికి దేవాదుల అధికారులు, ఐబి శాఖ డబ్బులు చెల్లించిందని అయినప్పటికీ కొమ్మూరి తన పలుకుబడిని ఉపయోగించి ఆ భూమిని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డు వేసుకొని ఇల్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆరోపించారు. చేర్యాల పెద్ద చెరువు స్థలం విషయంలో కబ్జాకోరు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తుల్జా భవాని రెడ్డి, జితేందర్ రెడ్డి, మారుతి ప్రసాద్ లతో ఎన్నికలకు ముందు ఒప్పందం కుదుర్చుకొని చేర్యాల ప్రజలను మోసం చేశాడని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటమి చెంది ప్రజలపై అసహన వ్యక్తం చేస్తూ నోటికి ఏది వస్తే అదే మాట్లాడుతున్నారని తప్పుడు కూతలను ఖండించాల్సిన అవసరం ఉందని ప్రజలను కోరారు. పది సంవత్సరాల నుండి ప్రజలను పట్టించుకోకుండా,ఎన్నికలకు ముందు వచ్చి ఇతర పార్టీల నాయకులను కొనుగోలు చేసి తప్పుడు పద్ధతిలో గెలవాలని ప్రయత్నిస్తే ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.



నియోజకవర్గంలో అనైతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నటువంటి పద్ధతులు మార్చుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ హెచ్చరిస్తుందన్నారు. చేర్యాల ప్రాంతంలో సిపిఎం పార్టీ అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిందని ప్రాజెక్టుల సాధన కోసం, చేర్యాల అంగడి బజారు పరిరక్షణ కోసం, పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని కబ్జాకోరులనుండి కాపాడడం కోసం, చేర్యాల పట్టణంలో ఇంటి పన్నులు పెంచిన దానికి వ్యతిరేకంగా,రోడ్ల సమస్యల పరిష్కారం కోసం, పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు సంక్షేమ పథకాల అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్మించిందని తెలిపారు. రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం, చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కోసం ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సిపిఎం కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, సిపిఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, నాయకులు పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సభలలో ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

**గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్**



**అక్షితన్యూస్ ఘట్కేసర్**

సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలలో ప్రజలు అందించే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని ఘట్కేసర్ మండల్ మరిపెల్లిగూడ గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ అన్నారు బుధవారం ఘట్కేసర్ మండల్ మర్రి పెల్లి కూడ లో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తులు ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుకూరి మంగమ్మ సాయిలు ఉప సర్పంచ్ నరేష్ గ్రామ వార్డు మెంబర్స్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు..

# అన్నదాన ప్రభువే.. శరణమయ్యప్ప

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

ఇచ్చోడాలో ఘనంగా అయ్యప్ప పడిపూజ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దివ్య పదినెట్టాంబడి కార్యక్రమాన్ని మాలదారులతో కలిసి ఘనంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ ప్రాంగణం అంతా అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో మార్మోగింది. అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి పడిపూజను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి గురుస్వాములతో పాటు మాలదారులు సివిల్ స్వాములు హాజరై పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఐదవ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం. ప్రిన్సిపాల్ శ్యామలత

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి..**

తుంగతుర్తి:- తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలు (2024-2025) విద్యా సంవత్సరం కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వైబి. శ్యామలత బుధవారం తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు డిసెంబర్ 18 నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆఖరి తేదీ ఈ నెల 6 వరకు అవకాశం ఉందని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తుని ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు.



# కృష్ణ పటేల్ నివాసంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కి హాజరైన జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని రాచమల్ల కృష్ణ పటేల్ నివాసంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడి పూజకు ముఖ్య అతిధి గా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గోన్నారు.స్వామి పడిపూజ ఆనంతరం గురు స్వామి చే స్వామీ ఆశీస్సులు పొంది అన్న సమారాధన కార్యక్రమంలో తన పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ పటేల్ తో పాటూ రామచందర్ గౌడ్, రాచమల్ల భాస్కర్ గౌడ్, కరణ్ గౌడ్, సత్తిరెడ్డి, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, మన్నే విజయ్ ముదిరాజ్, మన్నేపల్లి సాంబశివరావు, ఇలియాష్ షరీఫ్, సురేష్ ముదిరాజ్, పాపిరెడ్డి లు పాల్గొన్నారు.



# ప్రజాపాలన సభలలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

**–జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ప్రజాపాలన కార్యక్రమంలో చేపడుతున్న ప్రజాపాలన సభలలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం తల్లాడ మండల కేంద్రం నారాయణపురం విఎం బంజర పెనుబల్లి మండలం కల్లూరు మండలం కల్లూరు గ్రామ పంచాయితీ సత్తుపల్లి మున్సిపాలిటీ13 వ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యల పరిష్కరించే దిశగా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 407 గ్రామ పంచాయతీలు,60 వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, 1 లక్షా 99 వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తులను పూర్తి ఉచితంగా ముందస్తుగానే ఇంటింటికి అందజేసినట్లు దరఖాస్తుదారులు తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలో అందించాలన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరిస్తే సరిపోతుందని ఏ ఇతర ధృవీకరణ పత్రాల అవసరం లేదన్నారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, అట్టి రశీదును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలన్నారు. కుటుంబానికి ఒక దరఖాస్తు సమర్పించాలని, కుటుంబ సభ్యులు ఏ పథక లబ్ది కావాలో అది పూరించాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు ఏడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి డిఆర్డీవో విద్యాచందన కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి ఎంపిడివో లు శ్రీదేవి రవికుమార్ పెనుబల్లి తహసీల్దార్ ప్రతాప్ సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ సుజాత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా ఇమ్మడి సతీష్ ఎన్నిక

**కోదాడ అక్షిత ప్రతినిధి**



వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా కోదాడ కి చెందిన ఎన్ఆర్ఐ ఇమ్మడి సతీష్ బాబు నియామకమైనారు. వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్ నిన్న జరిగిన ఒక కార్యక్రమం లో నియామక పత్రం అందచేశారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులుగా 2023 లో చేసిన విశేష కృషికి, కోదాడ క్లబ్ ని అంతర్జాతీయ పటంలో నిలిపే విధంగా చేసిన సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ జోన్ చైర్మన్ గా పదోన్నతి లభించిందని ఐపీసీ పబ్బా గీతా దేవి, ఐపీసీ చల్లా విజయశేకర్, ఐపీసీ గరిణే శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా నూతనంగా ఎంపికైన జోన్ చైర్మన్ మాట్లాడుతూ రాబోయే కోదాడ వాసవి క్లబ్ నూతన కార్యవర్గానికి, వారు చేసే సేవా కార్యక్రమాలకు తన సహకారం అందిస్తానని, క్లబ్ కు మరింత గుర్తింపు లభించి మరొకసారి అంతర్జాతీయ లెవెల్లో మెడల్స్ సాధించేలా సలహాలు అందిస్తానని తెలియచేసారు. ఈ నియామకం పట్ల కోదాడ వాసవి క్లబ్ సభ్యులు, అధికారులు హర్షం వ్యక్తం చేసారు.

# ఎంపీ వద్దిరాజును కలిసిన లోకసభ సభ్యురాలు కవిత,పలువురు ప్రముఖులు





**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సరం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ లోకసభ సభ్యురాలు మాలోతు కవిత,పలువురు ప్రముఖులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసంలో బుధవారం ఉదయం ఎంపీ కవిత,వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పలువురు ప్రముఖులు రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు.మున్నూరుకాపు సంఘం ఎపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు,సంఘం ప్రముఖులు పారా నాగేశ్వరరావు,వాసుదేవుల వెంకటనర్సయ్య,కూసం శ్రీనివాసులు, జెన్నాయికోడే జగన్మోహన్, జెన్నాయికోడే శేఖర్, నాగసాయి రాజశేఖర్,బీఆర్ఎస్ నాయకులు మొద్దు సికిందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,కే.కిరణ్ గౌడ్ ,వరంగల్ నివాసి,ప్రముఖ వ్యాపారవేత్త సదా విజయ్ కుమార్,మహబూబాబాద్ జిల్లా కేసముద్రం గౌడ సంఘం నాయకులు కన్నా యాకయ్య, రాజేష్,సీహెచ్ వెంకన్న,ఎం.రవీందర్, సీహెచ్.యాలాద్రి తదితరులు ఎంపీ వద్దిరాజును కలిసి తమ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చేర్యాల,జనవరి 3 అక్షిత ప్రతినిధి:**

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం చేర్యాల పట్టణంలోని పంచతంత్ర ప్రైవేటు పాఠశాలలోని హెచ్ఎం ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చిన్నారులు సావిత్రిబాయి పూలే దంపతుల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు సావిత్రిబాయి కుటుంబ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ మండల వనరుల కేంద్రం రామన్నపేట లో, మునిపంపుల స్కూల్ కాంప్లెక్స్ లో జరిగింది. ఈ సందర్భంగా టి ఎస్ యు టి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఫోటోకి దండవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, రామన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్,మండల కమిటీ కోశాధికారి జనపాల చిన్న నరసింహ, సీనియర్ నాయకులు మట్టా రెడ్డి, కట్ట కృష్ణ, నాయకులు బోయ రాములు, ఉయ్యాల భిక్షం ఉపాధ్యాయులు శ్రీనివాస్,గీత, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,సుదర్శన్ రెడ్డి,సైదిరెడ్డి,నజీబ్, చైతన్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన జిడబ్ల్యూఎంసీ కమీషనర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను జిడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా బుధవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన ఆంగ్ల సంవత్సరం 2024 సందర్భం గా శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా విద్యా క్రాంతి కారిణి సావిత్రి భాయి పూలే

## చదువుల తల్లి సావిత్రి బాయి పూలే

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

లిభారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, భారతీయ సంఘసంస్కర్త, కవి రచయిత్రి బడుగు బలహీన వర్గాల విద్య క్రాంతి జ్యోతి, ఉపాధ్యాయుని మేధావి అట్టడుగు నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 193. వ జయంతిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాలి జగన్మోహన్ అధ్యక్షతన సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా బిసిటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమేకల వెంకయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే భార్యగా కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్యా ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని నమ్మి, స్త్రీ విద్య కోసం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణకు కృషి చేశారన్నారు. అందుకే స్త్రీలు విద్యావంతులు కావాలని భావించి ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1 న పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, నిరాశ్రయుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం జరిగిందన్నారు. తమ సామాజిక బాధ్యతగా పుణ్య దంపతులు విశ్వసించి ఆ దిశగా ప్రయత్నాలు చేశారు అన్నారు. నూతన వ్యవస్థ



కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారన్నారు. అందుకే ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యేలేటి వినోద్ కుమార్, పెద్దిరెడ్డి అమరేందర్ రెడ్డి, మైనం కృష్ణయ్య, కుంచారపు శ్రీధర్ కుమార్, లగిశెట్టి చైతన్య లత, గుడిపాటి కోటయ్య, పెండెం నాగలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయవాది పి.మాణిక్ యాదవ్ ను సన్మానించిన బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

హైకోర్టు న్యాయవాదిగా అడ్వకేట్ పట్టాపుచ్చుకున్న ఐలాపూర్ గ్రామ నివాసి టి.మాణిక్ యాదవ్ ను పటాన్ చెరు ముత్తంగి గ్రామంలో సన్మానించిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ న్యాయనికి కట్టుబడి ఉండాలని, అన్యాయాన్ని ఎదిరించాలని, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలవాలని వారిని గెలిపించాలని, న్యాయ పక్షాన నిలవాలని అని అన్నారు. దుర్మార్గులకు, కీచకులకు, సమాజ ద్రోహులకు శిక్షలు పడే విధంగా చేయాలని అన్నారు. శ్రీ మాణిక్ యాదవ్ ఇంతకింతకి పైకి ఎదగాలని జడ్జి స్థానానికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిల్డర్ ప్రసాద్ యాదవ్, శేర్లింగంపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన రాజు యాదవ్, హరిబాబు యాదవ్, గంగల మల్లేష్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, ఎర్ర గొల్ల సతీష్ యాదవ్, సిహెచ్ యాదవ్, కృష్ణ యాదవ్, తుమ్మటి మల్లేష్ యాదవ్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్ట,తరిగొప్పుల పోలీస్ స్టేషన్లు ఆకస్మిక చేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వెస్ట్ జోన్ పరిధిలోని తరిగొప్పుల పోలీస్ స్టేషన్ను బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం పోలీస్ స్టేషన్కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, అధికార పనితీరును పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తరిగొప్పుల పోలీస్స్టేషన్లో నమోదు న కేసు వివరాలతో పాటు, వాటి స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. అనంతరం శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా తీసుకోవాల్సిన చర్లపై పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డిసిపి సీతారాం, జనగాం ఏసిపి దేవేందర్ రెడ్డి, నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ, జనగాం ఇన్స్ స్పెక్టర్ పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్

**వరంగల్ , అక్షిత బ్యూరో:**



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసిపి. విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాని కళాశాలలో నిర్వహించిన లి" సైబర్ జాగ్రోక్త దివాస్" కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, సైబర్ చట్టాలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ. ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్, ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు – ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల,ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. తమ క్రెడిట్/డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు,సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు. కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో ఫోన్లకు చేస్తూ సైబర్ నేరగాళ్లు మెసేజ్ లను చేస్తున్నారు. నాకు అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచేసుకుని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వివిధ విభాగాలుగా సైబర్ మోసగాళ్ళు ప్రజలపై గురిపెట్టె అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండి, సైబర్ నెరగాలకు మోసాలకు బలికావద్దన్నారు. మహిళలు,చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్ లైన్ ఫిర్యాదుకు 1098,సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930,పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అధిక ప్రాచుర్యంలో ఉన్న కొరియర్ సర్వీసుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆన్లైన్లో బుక్ చేసిన వస్తువులు ఉన్నాయో లేదో చూసిన అనంతరమే నగదును కొరియర్ సర్వీస్ ఏజెంట్లకు ఇవ్వాలని, లేని పక్షంలో మోసపోయే అవకాశాలు ఎక్కువ శాతం నమోదు అవుతున్నాయని తెలిపారు. ఆన్లైన్ వ్యాపారం చేసే సమయాల్లో నగదును పెట్టుబడిగా చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని,ఆన్లైన్ బెట్టింగ్,గ్యాంబ్లింగ్ తో పాటు కస్టమర్ కేర్ నుంచి తమకు ఫోన్ చేస్తున్నామని వివరాలు అడుగుతే ఇవ్వకూడదని ఏసీపీ సూచించారు. ఈ సదస్సులో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, కేయుసి ఇన్స్ స్పెక్టర్ అబ్బయ్య, ఎస్. ఐ సురేష్, శివాని కాలేజీ ప్రిన్సిపాల్ తో పాటు సైబర్ క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంత్యోత్సవం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**


బుధవారం రోజు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని బిక్షపతి ఎన్క్లేవు లో గల న్యూగుడ్ షప్పర్డ్,చెవిటి, మూగ స్కూల్ నందు, సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిధిగా హాజరైన తాడిబోయిన రామస్వామి యాదవ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తదనంతరం,విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్, రబ్బర్స్, పండ్లు, బిస్కెట్స్, పంపిణీ చేసి, సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళా సంఘసంస్కరణి, మరియు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలకు ముఖ్యంగా, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహిళ, ఉద్యమకారిణి అని అన్నారు. అంతేకాకుండా స్త్రీ విముక్తి కోసం కృషి చేసిన నాయకి అని అన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన,గొప్ప సంఘసంస్కర్త అయినటువంటి తన భర్త మహాత్మా పులే గారితో పాటు కలిసి నడిచి, కష్టాలు భరించి, ప్రపంచ చరిత్రలోనే భర్తతో కలిసి నడిచిన ఆదర్శ సహచారిణి, అని అన్నారు. శూద్రులకు పాఠశాలలు ఏర్పాటుచేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. వితంతువులకు పునర్వివాహము జరిపి, అనాధలైన గర్భిణీలకు పురుడు పోయటం వంటి కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. బాల్యవివాహాలకు సతీసహగమనానికి శిరోమండనం నిరసించారు. మహిళా హక్కులే మానవ హక్కులని నినదించిన ధీర వనిత అని అన్నారు. మరియు సంఘములో అనేక సంస్కరణలకై పాటుపడినటువంటి పుణ్య దంపతులు సావిత్రిబాయి దంపతులు అని, నేటి యువత మహిళా సంక్షేమానికి, మహిళా సంరక్షణకు, మరియు సంపూర్ణ సాధికారతకు, కృషి చేయడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెరిసి, అధ్యాపకురాలు శ్రీదేవి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్ నరాల మహేశ్వర్ రెడ్డి కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.



# గంగారం పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ కు సంబంధించిన స్థలంలో జి.యన్.రాజు సుప్రీంకోర్టు లాయరు బోర్డు పెట్టడం పై చర్యలు తీసుకోండి




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**




బుధవారం రోజు చందానగర్ పీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి జిహెచ్ఎంసి కమిషనర్ చందానగర్ సర్కిల్ కి శేరిలింగంపల్లి మండలం తాసిల్దారు కి జి ఎన్ రాజు సుప్రీంకోర్టు లాయరు పైన కంప్లైంట్ ఇవ్వడం జరిగింది అతనిపై చట్టరీత్య తగు చర్య లు తీసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మచ్చ లేని నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పైన ఎవరై నా ఇలాంటి బోర్డులు పెట్టిన తప్పుడు సమాచారాలు చేసిన కాం గ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవర్ని వదిలి పెట్టరు అవినీతి, అక్రమాల కు , భూ కబ్జాలకీ ఆమడ దూరంలో ఉండే జగదీశ్వర్ గౌడ్ ప్రతిష్ఠను దెబ్బ తీసే వారికీ ఇది మా తరుపున హెచ్చరిక అని దొంతి శేఖర్ ముదిరాజ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.

## మరణం లేని ప్రజా కళాకారుడు సఫ్దర్ హష్మీ

వరంగల్, అక్షిత బ్యూరో: ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య. కళ ప్రజల కోసం, ప్రగతి కోసం ఉపయోగపడాలని తన జీవితాన్ని ప్రజా కళకే అంకితం చేసిన మహనీయుడు కామ్రేడ్ హష్మీ. ఈరోజు హష్మీ గారి 35వ వర్ధంతి సందర్భంగా పిఎన్ఎమ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ సురేందర్ భవన్లో వర్ధంతి సభ జరిగింది. దీని సందర్భంగా జిల్లా కార్యదర్శి వల్ల దాసు దుర్గయ్య మాట్లాడుతూ ప్రజల కోసం తమ కళ ని ఉపయోగించి భౌతికంగా మరణించిన కూడా ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచినవాడు హష్మీ అన్నారు. ప్రజా కళాకారునికి మరణం అనేది ఉండదన్నారు. విద్యార్థినుండే వామపక్ష భావాలకు ఆకర్షితుడై కళా రంగంలో వీధి నాటిక అనే ప్రక్రియని ప్రయోగాత్మకంగా ఉపయోగించి ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా కళారూపాలను తయారు చేసి ప్రజలను చైతన్యవంతం చేసినవాడు హష్మీ అన్నారు. వీధి నాటికను పోరాట ఆయుధంగా మలిచినవారు హస్మి అన్నారు. వారు ప్రదర్శించిన కుర్చీ కుర్చీ కుర్చీ అనే నాటిక ఆనాడు దోపిడీ రాజకీయ వర్గానికి సంచలనంగా మారిందని అన్నారు. చాలా చిన్నచిన్న సన్నివేశాలతో ప్రజలకు అర్ధమయ్యే విధంగా వారి సమస్యలను తన కళారూపాల ద్వారా తెలియపరిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య, ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నాయకులు డి రవి, రాజేష్ ఖన్నా, జీవన్, జానీ, మొగిలి, రాజు, ఎల్ల స్వామి, శ్రీలత, సమ్మక్క, రజిత తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య శ్రీ రామజన్మభూమి అక్షింతల వితరణ మహెూత్సవం

**గరిడేపల్లి, అక్షిత న్యూస్ :**

మండలంలోని పొనుగోడు గ్రామంలో బుధవారం అయోధ్య శ్రీ రామ జన్మభూమి నుండి వచ్చిన అక్షింతలను శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఇంటింటికి అక్షింతలు చేరవేయడం (వితరణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టెలికాం అడ్వైజరి కమిటీ బోర్డు మెంబర్, భాజపా సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర చరిత్రను తిరగరాస్తు, హిందూ దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేస్తూ శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అంకురార్పణకు శ్రీకారం చుట్టిన శ్రీ అయోధ్య శ్రీ రామ మందిర నిర్మాణ ఏర్పాట్లు అత్యంత అద్భుతమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న శ్రీ రామచంద్ర ప్రభుల వారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మన దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆ రామయ్య అక్షింతల వితరణ చేసే ఇంటింటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం అదృష్టం గా భావించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెల్దామన్నారు. ఈ కార్యక్రమం లో బొలిశెట్టి వినోద, మలికంటి యశోద, బత్తిని వీరమ్మ, బత్తిని నిర్మల, పోకల రజిత, బత్తిని అనసూర్య, బాల్తు వీరమ్మ, బాల్తు ఉదయ్, మేళ్లచెరువు సంధ్య, బిల్లా అన్నపూర్ణ, భాజపా, ఆర్ ఎస్ ఎస్, విశ్వహిందూ పరిషత్, మహిళా భక్తులు, యువకులు, ప్రముఖులు, పురవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడి పూజ కు హాజరైన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

23 వ డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు నంబి మురళి నివాసంలో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం కు హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## ప్రజా పాలనపై కళాజాత

**అక్షిత న్యూస్ వాజేడు**

వాజేడు మండలం గుమ్మడిదొడ్డి, , చీకుపల్లి, పేరూరు, నాగారం, గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటలతో ఆరు గ్యారెంటీలను ప్రజలకు అర్థమయ్యే విధంగా పథకాలను వివరించడం జరిగింది. ములుగు జిల్లా పల్లె పల్లెలో పండుగలా జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు, అధికారులను సంప్రదించి అర్హులైన పథకాలకు దరఖాస్తు చేసుకుని పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, సాంస్కృ తిక సారధి కళాకారులు ఈర్ల సాగర్, కనకం రాజేందర్, ఉంద్రాతి భాస్కర్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

## మహిళా విద్యా పోరాట యోధురాలు సావిత్రి

## నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మహిళల సమస్యలకు ఓ పరిష్కార మార్గం చూపిన మహానీయురాలు సావిత్రి భాయ్ పూలే అని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని కొనియాడారు. బుధవారం నకిరేకల్ లో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ మొదటిసారిగా భారతదేశంలో మహిళలకు విద్యా అవకాశాలు కల్పించాలని పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రి భాయ్ అని స్మరించుకున్నారు. బాల్య వివాహాల రద్దు మీద పొరాడిన గొప్ప చరిత్ర అమేదని వ్యాఖ్యానించారు. సతీ సహగమనం నిషేధం, బాలికలకు విద్య, సమాన అవకాశాలు వంటి అంశాలపై ఆమె చేసిన పోరాటం ఏనాటికి మరువలేనిదని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల మహిళలను బానిసత్వం నుంచి, అక్రమ రవాణా నుంచి కాపాడిన వ్యక్తిగా సావిత్రి భాయ్ పేరుగాంచారని వివరించారు. చిన్నతనంలోనే పెళ్లి కావటం వల్ల విద్యకు దూరమైనప్పటికీ, ఆ తర్వాత భర్త మహాత్మ జ్యోతిబాపూలే సాయంతో చదువుకుని తనతో పాటు బాలికల కోసం పూణేలో ప్రత్యేకంగా మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించిన దూరదృష్టి కలిగిన మహిళా నేత సావిత్రి అని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మహిళా కన్వీనర్ బందెల అనిత, కేతాపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కృషి ...బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రైతుల, మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్అర్ ఆన్నారు. బుధవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ టీఎన్జీఓల సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్అర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానన్నారు. రైతు ధాన్యానికి గిట్టుబాటు ధర రాకుంటే మార్కెట్ గోదాముల్లో ధాన్యంనిల్వ చేసుకుని 75 శాతం రుణ సౌకర్యం పథకం రైతుబంధు ఉందని, రైతులు సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మార్కెటింగ్ శాఖ టీఎన్ జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చిలక నర్సింహారెడ్డి అన్నారు. మార్కెటింగ్ శాఖలో ఉద్యోగులకు 3 నెలలుగా వేతనాలు రాని పరిస్థితి ఏర్పడిందని, మెరుగు పర్చేందుకు చొరవ చూపాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కానప్పుడు ధాన్యం అమ్ముకునేందుకు రైస్ మిల్లుల వద్ద పడిగాపులు పడ్డ రైతులకు అన్నం అందించిన బిఎల్అర్ రైతులకు మెలే చేస్తారని ఆయన అన్నారు. తొలుత బిఎల్ఆర్ ను మహారాజ టోపీ పెట్టి గజమాల, 200 నోటు బుక్కులతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులూ ది. స్కై లాబ్ నాయక్, దామరచర్ల ఎంపిపి డి.నందిని రవితేజనాయక్, నాయకులు నాగునాయక్, టీఎన్ జీఓ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ముక్రం, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుబాబు, మహేష్, స్థానిక మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, కిరణ్ కుమార్, శ్రవణ్, సహాయ కార్యదర్శి సైదులు, గిరి, సిబ్బంది పురం రవిలు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మ వారిని దర్శించుకున్న దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమీషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని దేవాదాయ ధర్మాదయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ సందర్శించారు. కమిషనర్ వెంట వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతా రావు వున్నారు. ఆలయనికి విచ్చేసిన అనిల్ కుమార్ కి దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి శేషుభారతి, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం దేవాలయ మహామండపంలో కమిషనర్ అనిల్ కుమార్ కి వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాల కార్యనిర్వహణాధికారి రాజేంద్ర వరంగల్ దేవాదాయ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ వీరస్వామి, పరిశీలకులు సంజీవ రెడ్డి తదితరులు వున్నారు.

